తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8
Follow :

## భూ రీ-సర్వేతో సమస్యలకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్ అంకిత్

### సీతాయిగూడెంలో రీ-సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్



**చంద్రుగొండ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** భూ రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం చంద్రుగొండ మండలం సీతాయిగూడెంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, ఖచ్చితత్వంతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

గ్రామ పరిధిలో మొత్తం 1,823 ఎకరాలకు రీ-సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుతం గ్రామ సరిహద్దులు, భూముల వివరాల పరిశీలన కొనసాగుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, రికార్డుల్లో వివరాలు నమోదు కాని భూములు, క్షేత్రస్థాయి వివరాలకు రికార్డులకు మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు తెలిపారు.

**పాత రికార్డులను పరిశీలించిన కలెక్టర్**

సుమారు 1920ల నాటి పాత భూ మ్యాప్‌లు, రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి, భవిష్యత్‌లో కూడా సులభంగా గుర్తించే విధంగా శాశ్వత హద్దు గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు.

**గిరిజనులతో మాట్లాడిన కలెక్టర్**

ఈ సందర్భంగా గ్రామంలోని గిరిజనులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. పాత రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో ఉన్న భూములను గుర్తించడం ద్వారా భూ హక్కులకు స్పష్టత వస్తుందని గిరిజనులు తెలిపారు. భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు రికార్డుల్లో తప్పిపోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రీ-సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో అశోక్, సర్వే, అటవీ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట (జనంసాక్షి):** వీరనారి చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, పోరాట పటిమ తరతరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అణచివేత, భూస్వామ్య వ్యవస్థకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఆ స్ఫూర్తితో సమాజ పురోగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ చైతన్యవంతంగా ఉంటారని, జిల్లాలోని ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.? కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో జిల్లా ప్రజలు ఉన్నత స్థాయికి ఎదగాలని, చాకలి ఐలమ్మ వంటి మహానాయకుల చరిత్రను నేటి తరానికి అందిస్తూ, యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ కె.నరసింహా మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అన్నారు. చరిత్రను చదువుకోవడమంటే గతాన్ని నెమరువేసుకోవడమే కాకుండా, నాటి స్ఫూర్తితో మార్గదర్శకంగా ముందుకు సాగడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, విఆర్ఓ ప్రేమ్ రాజ్, బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్, నాయకులుడాక్టర్ రామ్మూర్తి యాదవ్,బోమ్మగాని శ్రీనివాస్, బంటు కృష్ణ, చింతలపాటి చిన్న శ్రీరాములు,మట్టిపల్లి సైదులు, పోతుగంటి వీరాచారి, చల్లమల నరసింహ, తల్లమల్ల హసెన్, దున్నా శ్యామ్,నాగయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం:కలెక్టర్ దివాకర టీఎస్



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా భూముల విస్తీర్ణంలో తేడాలు, రికార్డుల్లోని లోపాలు, హద్దుల వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ఎర్రుపాలెం మండలం లోని తాటిగూడెం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. పంట పొలాల్లో నడుచుకుంటూ వెళ్లిన కలెక్టర్ రైతుల సమక్షంలో అధికారులు నిర్వహిస్తున్న రీ-సర్వే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి సర్వే తీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక యంత్రాల సహాయంతో చేపడుతున్న భూ రీ-సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్‌తో కూడిన భూధార్ కార్డు అందుతుందని తెలిపారు. గతంలో కొంతమంది రైతులకు పట్టాదారు మిగతా 11లో

## నేరాల నియంత్రణ పెండింగ్ కేసుల పరిష్కారానికి

# ప్రత్యేక ప్రాధాన్యత

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



### కల్లూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**కల్లూరు సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బుధవారం సాయంత్రం సమయంలో కల్లూరు పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణ చర్యలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రజలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్దేశిత గడువు లోగా దర్యాప్తు పూర్తి చేసి, నేరస్తులకు చట్ట పరంగా శిక్ష పడేలా పటిష్టమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలు, మహిళలు మరియు బాలలపై జరిగే నేరాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసి, సమస్యాత్మక వార్తా లోపలి పేజీలో

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక విగ్రహాల నిమజ్జనంకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ కె.నరసింహ, అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఘనంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో ఏర్పాట్లు, ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉందని, గతేడాది సూర్యాపేట పరిధిలోనే వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగిన నేపథ్యంలో ఈ ఏడాది నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రస్తుతం అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో లేనందున నిమజ్జనంకు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని అనువైన ప్రాంతంలో ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, పోలీస్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవరించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. శాంతిభద్రతలకు మిగతా 14లో

# గల్లి కో బెల్ట్ షాప్

○ గ్రామాలో ఏరులై పారుతున్న మద్యం

○ పట్టించుకునే నాదుడే లేడు






**ఆత్మకూరు (ఎం) సెప్టెంబర్ (10) జనంసాక్షి**
ఆత్మకూరు మండలం తో పాటు మండలం లో నీ అన్ని గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది. ఆత్మకూరు మండలం కు రెండు వైన్స్ షాప్స్ కు టెండర్ ఉండగా అవి సమయానికి ముస్తువున్నారు అని మందు బాబుల కు అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు.
అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతున్నది. వైన్, బార్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటున్నది. ఎప్పుడంటే అప్పుడు.. ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ ఇండ్లలోనే లభిస్తున్నది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతున్నది. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వా హకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**ఇళ్లలోనే బెల్టు షాపులు**

ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు, మూడు భయం భయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. కిరాణా దుకాణాలు గా జనరల్ స్టోర్స్ గా హోటల్ గా నడిపిస్తున్నారు. ఏకంగా ఇళ్లలోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తు న్నారు. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ ఇటు వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపులపై చర్యలు తీసుకుంటారా?.. లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

**అధికారులు నిద్రమత్తు వీడాలి..**

గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా సం బంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. మద్యా నికి బానిసై యువత ఉద్యోగాలకు వెళ్లక పోవడంతో కుటుంబాల్లో ఘర్ష ణలు చోటుచేసుకుంటున్నాయి. మద్యం కోసం ఆయా గ్రామాల బాటపట్టి యువత రోడ్డు ప్రమాదాలకు గురవు తున్నారు. అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాల్లో ఉన్న బెల్టు దుకాణాలను మూసివేయాలి. మద్యానికి బానిస కాకుండా యువతకు ప్రభుత్వం అవగాహన కల్పించాలి.

**మా ఊళ్లో బెల్టుషాపులు తీసేయాలి: ఆత్మకూరు మహిళలు**

మా గ్రామంలో విచ్చల విడిగా బెల్టుషాపులు వెలిశాయి. ఇటు అధికారులు కానీ.. అటు ప్రజాప్రతినిధులు కానీ.. పట్టించుకున్న పాపాన పోవడం లేదు. పచ్చని సంసారా లుపాడవుతున్నాయి. వేకువ జామునే బెల్టుషాపులు తెరిచి ఉంటున్నాయి. ఈ గ్రామంలో ప్రతి కిరాణా షాపు బెల్టుషాపుగా మారింది. యువకులు తాడుగుకు బానిస అవుతున్నారు. ఉదయం లేవగానే చాయ్ తాగుతారో లేదో తెలియదు కానీ.. మద్యం మాత్రం తాగకుండా ఉండలేక పోతున్నారని, పనిచేసిన డబ్బులు మొత్తం తాగుడుకు ఖర్చు పెడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్టుషాపులు తొలగించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు.

**ఎన్ని వార్తలు రాసిన నిద్ర మత్తు వీడని అధికారులు**

కొన్ని రోజుల నుంచి బెల్ట్ షాప్ మాఫియా గురించి పత్రికలో ఎన్ని వార్తలు రాస్తున్న ఫోన్ ద్వారా సమాచారం తెలిపిన కూడా అధికారులు మాత్రం తనిఖీలు చేయడం లేదు. ఇలా అధికారులు మత్తు విడకుండా వుంటుంటే బెల్ట్ షాప్ మాఫియా నుంచి ముడుపులు మూడుతున్నాయని సందేహం కలుగుతుంది. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు చేస్తారో లేదో చూడాలి. ఈ బెల్ట్ షాప్ మాఫియాను మూసేస్తారో లేదో వేచి చూడాలి.



## ప్రజల చెంతకే వైద్యం..

## తీదేడులో కామినేని ఉచిత వైద్య శిబిరం..

**చింతపల్లి, సెప్టెంబర్ 10(జనంసాక్షి)**
గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో తీదేడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో కామినేని హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.వివిధ ఆరోగ్య సమస్యలపై ప్రజలకు వైద్య సలహాలు అందించడంతో పాటు, అవసరమైన వారికి తగిన చికిత్స, మందులు మరియు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రజలు వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,వారి గ్రామంలోనే వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఈ శిబిరం ప్రత్యేకతగా నిలిచిందన్నారు.పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు వైద్య శిబిరానికి హాజరై తమ ఆరోగ్య సమస్యలను వైద్యులతో సంప్రదించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కామినేని హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు మరియు సిబ్బందికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన మరియు అవసరమైన వైద్య సూచనలు అందించడంలో ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు యాదవ్, కామినేని హాస్పిటల్ వైద్య బృందం,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

**సహాయ వ్యవసాయ విస్తరణ అధికారి, జోష్ణ**



**తుంగతుర్తి సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
ప్రతి రైతు తప్పనిసరిగా వేసిన పంటను నమోదు చేయించుకోవాలని తుంగతుర్తి సహాయ వ్యవసాయ విస్తరణ అధికారి జోష్ణ అన్నారు, గురువారం మండల కేంద్రం లో డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా గ్రామంలోని వరి,కంది, నువ్వులు,పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఏ పంట ఏ రకము పంట వేసారనేది డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్న వాలంటీర్లకు సరైన సమాచారం అందించాలని కోరారు. ఆన్లైన్ చేయించుకున్న వారికి మాత్రమే సన్న వరి కి బోనస్ వస్తుందని ఇక పత్తి రైతులు సీసీలో విక్రయించుకోవడానికి విలు అవుతుందని అన్నారు, ప్రతి రైతు తప్పనిసరిగా పంటలను ఆన్లైన్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ రైతులు డి.ఎన్.ఎస్. బోయిని సతీష్ , తదితర రైతులు పాల్గొన్నారు.



## తానేదారిపల్లిలో ఘనంగా శ్రీ పెద్దమ్మతల్లి బోనాలు

**మర్రిగూడ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తానేదారిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి బోనాల పండుగను గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, భక్తులు బోనాలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు.అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, తానేదారిపల్లి గ్రామం మరింత అభివృద్ధి చెందాలని శ్రీ పెద్దమ్మతల్లిని ప్రార్థించారు. భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.
ఈ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నర్సింహ,ఉప సర్పంచ్ పొగాకు సైదులు, వార్డు సభ్యులు భీమనగోని యాదయ్య, పొగాకు జంగయ్య, ఎర్రయ్య, పాముల యాదయ్య, బండి హనుమంతు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీయే.. రాజ మార్గం

○లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

○హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : గజ్జె చరమందరాజు



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
ఈనెల 12 తేది శనివారం నాడు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ సిఐ గజ్జె చరమందరాజు కోరారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పదదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్, రోడ్డు నిభందనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ ఇలా రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. రాజీయే... రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పదదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకునేవారు సంభందిత పోలీస్ అధికారుల ను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.

# తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరఫ్ చేయాలి





○దళిత వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్
○ముఖ్యమంత్రి పదవిలో ఉన్నన్ని రోజులు అంబేడ్కర్ జయంతులకు, వర్ధంతులకు నివాళులర్పించని దుర్మార్గుడు కేసీఆర్..
○జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 09(జనంసాక్షి): అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు తాతా మధు,నవీన్ కుమార్ రెడ్డి లను వెంటనే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ పై శాసన మండలి సభ్యులు మాట్లాడిన దానికి కెసిఆర్ క్షమాపణలు చెప్పాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని,కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న తొమ్మిదిన్నర ఏళ్లలో ఎన్నడూ అంబేద్కర్ జయంతులకు, వర్ధంతులకు నివాళులర్పించని దుర్మార్గుడు కేసీఆర్ అని విమర్శించారు.తాతా మధు వొళ్ళు మదమెక్కి స్పీకర్ పై మాట్లాడారని అదే స్థానంలో దళిత వర్గానికి చెందిన స్పీకర్ కాకుండా అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి స్పీకర్ గా ఉండి ఉంటే ఇలానే మాట్లాడేవారా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ,జరిగిన ఘటనకు పశ్చాత్తాపం తెలపకుండా నిన్నటి రోజున దళితులు ఎర్రవల్లి ఫాం హౌజ్ వద్దకు వెళ్తే పసుపు నీళ్లతో శుద్ధి చేయడం,ఫాం హౌజ్ వద్ద దళితుల మీద దాడులు చేయడం అంటేనే దళితుల పట్ల వారి వైఖరి ఏంటో అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు.దళితుడు స్పీకర్ గా ఉన్నందునే ఎక్కడ అధ్యక్షా అని మైక్ అడగాల్సి వస్తుందో అని ప్రజా సొమ్మును జీతంగా తీసుకుంటూ అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శాసన మండలి సభ్యులను వెంటనే భర్తరఫ్ చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్,శంకర్,బాబా,రాంబాబు,కమలి,శారద తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపురంలో రీ-సర్వేకు శ్రీకారం!

భూముల హద్దుల గుర్తింపుతో రైతుల్లో హర్షం
ఏళ్లుగా పట్టాల కోసం ఎదురుచూపులు.. భూధార్‌పై ఆశలు
త్వరితగతిన సర్వే పూర్తి చేసి భూధార్ అందించాలని రైతుల విజ్ఞప్తి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 9, జనంసాక్షి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే ప్రక్రియలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలోని నర్సాపురం (రాజపురం) రెవెన్యూ గ్రామం ఎంపికైంది. ఈ నేపథ్యంలో బుధవారం సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు నర్సాపురం గ్రామాన్ని సందర్శించి భూముల హద్దులను గుర్తించే ప్రక్రియను ప్రారంభించారు. సర్వే, రెవెన్యూ అధికారులు పంట పొలాల్లోకి వచ్చి సర్వే చేపట్టడంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.నర్సాపురం రెవెన్యూ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా పలువురు రైతులకు భూములకు సంబంధించిన పట్టాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు తమ భూములకు హక్కు పత్రాలు, భూధార్ కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు.సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, భూముల హద్దులు, హక్కులను స్పష్టంగా నమోదు చేసి అర్హులైన రైతులకు త్వరితగతిన భూధార్ అందించాలని రైతులు అధికారులను కోరుతున్నారు. రీ-సర్వే ప్రారంభం కావడం తమకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ లక్ష్మీనారాయణ, జీపీఓ బాలకృష్ణ, సర్వేయర్లు రాజేశ్వరి, పల్లవి, అజయ్, రైతులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుబాకుల రాము, బన్నె ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలి

## కలెక్టరేట్ ముందు ప్రగతిశీల మహిళా సంఘం ధర్నా



ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి ) ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెంచిన నిత్యవసర సరుకులు తగ్గించాలని బుధవారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పాల్గొని మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం నిత్యావ సర సరుకుల ధరలను అధికంగా పెంచి,సామాన్య, మధ్యతరగతి ప్రజల మీద భారాలు మోపినారని,ఇది దుర్మార్గమైన చర్యకు నిదర్శనమని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికే ప్రజలు పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్ మరియు ఆరోగ్యానికి సంబంధించిన మందులు వైద్య ఖర్చులు, కరెంటు చార్జీలు, బట్టలు వంటివి పెంచి నారు. ఈ చార్జీల భారాలతో ప్రజలుఇబ్బందులు పడుతూ ఉంటే మోడీ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై నిత్యావసర సరుకుల అయినటువంటి మంచి నూనె, పంచదార, పప్పులు, ఉల్లిగడ్డ ధరలను పెంచి సామాన్య మానవులు బ్రతకలేని పరిస్థితికి దిగజార్చార ని ఆమె విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలను నెరవేర్చడం కోసం పని చేస్తోందని మరియు ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నెరవేర్చకుండా తిరిగి ప్రజల మీద భారాలు వేయటం అవకాశవాదం,ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆమె ప్రభుత్వం ని విమర్శించారు.ప్రధాని మోడీ ప్రభుత్వం అంబానీ, అదా ని లాంటి కార్పొరేటు బహుళ జాతి కంపెనీల ప్రయోజనాలు కాపాడటం కోసం పనిచేస్తున్నారు, పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించకుంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, మరియు 14 రకాల నిత్యావసర సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించాలని ఆమె మోడీ ప్రభుత్వాన్ని కోరారు..అలాగే ప్రజల కొనుగోలు శక్తికి అనుకూలంగా ధరలను నిర్దేశించాలి అని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద మోడీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను తగ్గించాలని నిరసిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలోవినూత్న నిరసన కార్యక్రమం. మరియు ర్యాలీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు టి.ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, జిల్లా నాయకులు గోగినపల్లి సరోజిని, పరిమిల, అనసూయ, సుగుణ, సునీత,సీత, నిర్మల, పుల్లమ్మ, మరియమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

బూర్గంపహాడ్ సెప్టెంబర్ 09 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ప్రాణహాని కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై, నేరాన్ని ప్రోత్సహించారంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసీఆర్ చావును కోరుతూ వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. ఈ అంశంపై అసెంబ్లీలో సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ నాయకు లను అడ్డుకున్నారని కూడా వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ టౌన్ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, మేడం లక్ష్మీనారాయణరెడ్డి, దారం కృష్ణారెడ్డి, మేడగం శ్రీనివాస్‌రెడ్డి, చిన్నపరెడ్డి, చేతుల పెద్ద వీర్రాజు, బానోతు శ్రీను, వార్డు సభ్యులు నాగేశ్వరరావు, కోటయ్య,నాగయ్య, మాజీ గ్రామ కమిటీ నాయకులు సురేష్, బోరెం శీను, గుల్ మహమ్మద్, మాజీ వార్డు సభ్యులు కామిరెడ్డి పద్మ, మాజీ ఎంపీటీసీ దాసరి వెంకటరమణ, బండారి లక్ష్మీనారాయణ, మదమంచి రాజేశ్వరరావు, సాధిక్ భాష, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కేవీ రమణ, యారం వెంకట్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, పంగి సురేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి: డీఎస్పీ శివరాం రెడ్డి






నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 9,(జనం సాక్షి): రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత, సోదరభావ వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, శాంతి సంఘ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి కోరారు.వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాల భద్రత తదితర అంశాలపై శాంతి సంఘ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాన్ని నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో కూడా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఊరేగింపుల్లో మద్యం సేవించి పాల్గొనడం, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత అత్యుత్సాహానికి లోనై ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని సూచించారు.సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని, వదంతులు, ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు, అభ్యంతరకర వీడియోలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే కంటెంట్‌ను ప్రచారం చేయవద్దని డీఎస్పీ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిమజ్జనం రోజున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని, అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వాహనదారులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని కోరారు.గణేష్ విగ్రహాల ప్రతిష్ఠ, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో నిబంధనలు ఉల్లంఘించరాదని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి నినాదాలు, వ్యాఖ్యలు, కార్యక్రమాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరి సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ శివరాం రెడ్డి కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్డీఓ అశోక్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమేర్, శాంతి సంఘ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, వేరెళ్లి చంద్రశేఖర్, కర్నాటి యాదగిరి, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సీఐలు రాజశేఖర్ రెడ్డి, ఆదిరెడ్డి, ఎస్ఐలు సైదాబాబు, శివకుమార్, ఇతర పోలీసు అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శాసన సభ్యులపై సస్పెన్షన్ ఎత్తి వేయాలి

## మాజీ ఎంపీపీ, తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
గత మూడు రోజులుగా జరుగుతున్న శాసన సభా సమావేశల్లో ప్రజాసమస్యలు చర్చించకుండా ప్రజాధనం వృధా చేసిన ప్రభుత్వం అకారణంగా బిఆర్ఎస్ శాసనసభ్యులను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు, గురువారం విలేకరులతో మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం ప్రజా సమస్యలను చర్చించేందుకు సభ్యులపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై తగ చర్యలు తీసుకోవాలని కోరారు, కెసిఆర్ చావు కోరుతున్నానని బహిరంగంగా ప్రకటించిన ఎమ్మెల్యే శంకర్ పై అనార్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు, సభలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటే ప్రజాసమస్యలపైన నిలదీస్తారనే భయం ఆరు గ్యారంటీలు. 420.హామీలు. అక్రమంగా నిషేదిత జాబితా22అ లో అక్రమంగా చేర్చిన భూముల గురించి ఎక్కడ ప్రశ్నిస్తారానో ప్రభుత్వం కుట్ర పన్ని సభకు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు, కెసిఆర్ చావును కోరుతూ బహిరంగంగా మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపెల్లి శంకర్ సభ్యత్వాన్ని రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఎర్రవల్లి కెసిఆర్ ఫామ్ హౌస్ వద్దకు అక్రమంగా చొచ్చుకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని అన్నారు. కెసిఆర్ అంటేనే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. వారు చేసిన పోరాటం వల్లనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన నగ్నసత్యాన్ని ప్రజల గుండెల్లో ఉందని అన్నారు. తిరిగి కెసిఆర్ ను ప్రభత్వాన్ని తెచ్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. మండల నాయకులు గుడిపాటి వీరయ్య గోపగాని వెంకన్న తాళ్లపల్లి యాకయ్య. మల్లెపాక రాములు. గడ్డం సోమేశ్ పాలడుగు జలంధర్ బొజ్జ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మర్రిగూడ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
మర్రిగూడ మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఖుదాబక్ష్ పల్లి గ్రామ శివారులో ఈ నెల 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన సిలివేరు అనిల్ (25), తండ్రి మల్లేశం, సెప్టెంబర్ 6వ తేదీ సాయంత్రం ఖుదాబక్ష్ పల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదంలో అతనికి తలకు, శరీరానికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులుగా ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడిన అనిల్, పరిస్థితి విషమించి సెప్టెంబర్ 8వ తేదీన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై మృతుడి అన్న సిలివేరు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**నూతనకల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
మండల పరిధిలోని గుండ్ల సింగారం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో సునీత సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.




## లైఫ్‌స్టార్ ఆసుపత్రిలో సంక్లిష్ట శస్త్రచికిత్సకు వైద్యుల విజయం..

### ఆధునిక వైద్య పరిజ్ఞానంతో ఆపరేషన్.. కోలుకుంటున్న రోగి తొంటి కీలు మార్పిడి విజయవంతం

**చింతపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో ఉన్న లైఫ్‌స్టార్ ఆసుపత్రిలో అత్యంత సంక్లిష్టమైన తొంటి కీలు మార్పిడి శస్త్రచికిత్సను వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. తీవ్రమైన ఎముకలు, కీళ్ల సమస్యతో బాధపడుతున్న ఓ రోగికి లాంగ్‌స్టెమ్ బైపోలార్ సర్జరీ ద్వారా తొంటి భాగంలో కీలు మార్పిడి చేసినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఆధునిక వైద్య పరిజ్ఞానం, నిపుణులైన వైద్య బృందం సమన్వయంతో శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పి. వినోద్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను సైతం అనుభవజ్ఞులైన వైద్య బృందంతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. శస్త్రచికిత్సను విజయవంతం చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు.


## కేసీఆర్ దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ (10) జనంసాక్షి**
దళితులు తాకిన ఫామ్‌హౌస్ ప్రాంగణాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అంటరానితనాన్ని పెంచి పోషించడమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెల్ల రమేష్ మాదిగ విమర్శించారు. ఈ ఘటనపై మాజీ సీఎం కేసీఆర్ దళితులకు బహిరంగంగా, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా మాల, మాదిగలు ఏకమై నిరసనలు చేపట్టి, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే వేలాది మందితో ఫామ్‌హౌస్‌ను ముట్టడిస్తామని తెలిపారు.

## సెప్టెంబర్ 15న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పాఠశాలల క్రీడా పోటీలు

### ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు అవకాశం



**చింతపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
చింతపల్లి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పాఠశాలల క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 15న గడియ గౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి నీరుడు అంజయ్య తెలిపారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతోపాటు జూనియర్ కళాశాలల విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలు ఒకే రోజు నిర్వహించనున్నందున పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు ముందస్తుగా అర్హులైన క్రీడాకారులను ఎంపిక చేసి నిర్ణీత సమయానికి క్రీడా ప్రాంగణానికి తీసుకురావాలని సూచించారు. మండలంలోని అన్ని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు తప్పని సరిగా హాజరై క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన రెడ్డి సంక్షేమ సంఘం

**ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ (10) జనంసాక్షి**
రెడ్డి సామాజిక వర్గంపై అవమానకర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆత్మకూరు మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బల ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 5న నకిరేకల్‌లో జరిగిన సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు కులాల మధ్య గొడవల కు దారితీసేలా ఉన్నాయని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కందిడి అనంతరెడ్డి, యాస లక్ష్మారెడ్డి, మోహన్‌రెడ్డి మరియు ఇతర రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో

# జిల్లా ఎస్పీ వినతి పత్రం..

**కనగల్లు సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
కెసిఆర్ ఫామ్ హౌస్ నుదళితులు ముట్టడి తో, ఫామ్ హౌస్ ను పసుపు నీళ్లతో శుద్ధి చేయించడాన్ని నిరసిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్ ద్ర ప వార్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ స్వామి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల అవుతున్న ఇంకా దళితులను అంటరాని వాళ్లగానే చూడడం హేమమైన చర్యగా భావిస్తున్నామని ఈ దుశ్చర్యలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా అధికార ప్రతినిధి పెరికి అంజయ్య తదితరులు ఉన్నారు.

# అనుమతుల్లేని ల్యాబ్‌లపై ఉక్కుపాదం మోపాలి

## వైద్యుల అనుసంధానం లేకుండానే రక్త పరీక్షా కేంద్రాల నిర్వహణపై ఆరోపణలు

**అశ్వాపురం సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మండలంలో ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నప్పటికీ సంబంధిత వైద్యశాఖ అధికారులు సరైన స్థాయిలో పర్యవేక్షించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హత కలిగిన వైద్యుల పర్యవేక్షణలోనే రక్త పరీక్ష కేంద్రాలు నిర్వహించాలని నిబంధన ఉన్న అశ్వాపురం మండలంలో అది ఎక్కడ కానరావడం లేదు.

కొన్ని కేంద్రాల్లో అవసరమైన అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది, నాణ్యతా ప్రమాణాలు ఉన్నాయా? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ ల్యాబ్‌ల నిర్వహణలో నిబంధనలు, అర్హతలు, వైద్యుల అనుసంధానం తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. పరీక్షలు నిర్వహించే సిబ్బందికి తగిన అర్హతలు ఉన్నాయా? రక్త పరీక్షల నివేదికలు కచ్చితంగా వస్తున్నాయా? పరీక్షలను సూచిస్తున్నది ఎవరు? వాటిని వైద్యపరంగా సమీక్షిస్తున్నది ఎవరు? అనే అంశాలపై సమగ్ర తనిఖీ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా మండలంలోని కొన్ని ప్రాంతాల్లో ఆర్‌ఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రాథమిక చికిత్సకు పరిమితం కావాల్సిన వారు రోగులకు వివిధ మందులు ఇవ్వడం, పరీక్షలు సూచించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీంతో సరైన సమయంలో అర్హత కలిగిన వైద్యుడిని సంప్రదించకపోవడం వల్ల రోగుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**నోటీసులతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి:**

గతంలో తనిఖీలు, నోటీసులకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అధికారులు ఈసారి మండలంలోని అన్ని ప్రైవేట్ ల్యాబ్‌లు, రక్త పరీక్షా కేంద్రాలు, ఆర్‌ఎంపీ క్లినిక్‌లపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేని, నిబంధనలు పాటించని కేంద్రాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత లేని వ్యక్తులు వైద్యం చేయకుండా కఠినంగా పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. సరేనా అర్హత లేని ఆర్‌ఎంపీలు అతి ఉత్సాహంతో పరిమితికి మించి వైద్యం చేయడంతో ఇటీవల ప్రాణాలు గాల్లో కలిసిన సందర్భాలను ప్రజలు గుర్తు చేస్తున్నారు. అటువంటి సంఘటన పునరావతం కాకుండా చర్యలు చేపట్టడంతో పాటు



ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన అంశం కావడంతో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ల్యాబ్‌ల అనుమతులు, సిబ్బంది అర్హతలు, వైద్యుల అనుసంధానం, పరీక్షల నాణ్యత, ఆర్‌ఎంపీల వైద్య పరిధి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



# మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు!

## వాహనదారులకు ఎస్సై మేడా ప్రసాద్ హెచ్చరిక

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 10 (జనంసాక్షి)**

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై బూర్గంపహాడ్ పోలీసులు కొరడా ఝుళిపించారు. సారపాక సెంటర్‌లో గురువారం సాయంత్రం బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను నిలిపి పత్రాలను పరిశీలించడంతో పాటు డ్రైవింగ్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్‌తో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఎస్సై మేడా ప్రసాద్ హెచ్చరించారు. క్షణిక నిర్లక్ష్యం తీవ్రమైన ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, ప్రమాదాల నివారణలో వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై మేడా ప్రసాద్ కోరారు.

# కార్యాలయం సరే కనగల్లు పూర్తిపేరేది

## క, గ ఊడిపోయి, న, ల్లు మిగిలాయి

**కనగల్లు, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** కార్యాలయానికి పేర్లు సక్రమంగా ఉన్నాయా లేవా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులులో పారదర్శకత లోపించినట్లు తెలుస్తుంది. ప్రధాన గేటు నుంచి ఎంపీడీవో కార్యాలయంలోకి అధికారులువిధులకు ప్రతిరోజు వెళుతున్న ఎదురుగా ఉన్న మండల పరిషత్ కార్యాలయం కింది వరుస లో కనగల్లు అనే అక్షరాల లో (క,) (గ,) ఊడి పోయి (న,)(ల్లు) మిగిలి స్పష్టంగా కనిపిస్తున్న అధికారులువాటిని పరిశీలన చేయకపోవడం శోచనీయం..





# పార్టీ సీనియర్ నాయకుడికి పరామర్శ

**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి సెప్టెంబర్ (10):** బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాశం ప్రభాకర్‌రెడ్డి ని మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ బీసు చందర్‌గౌడ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.

# విఘ్నేశ్వరుడి మట్టి విగ్రహాలను పూజిద్దాం

## భక్తులు హిందూ ధర్మాన్ని కాపాడండి

- ○ విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలి
- ○ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలే శ్రీను యాదవ్

**కామేపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** విగ్నేశ్వరుడి కృప కటాక్షలతో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. ?విఘ్న నివారకుడు, సకల విద్యలకూ అధిపతి అయిన ఆ మహా గణపతి ఆశీస్సులతో జిల్లా ప్రజల జీవితాల్లోని కష్టాలు తొలగిపోవాలని, ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని ఆయన కోరారు.మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన గణేష్ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ పండగను పర్యావరణహితంగా జరుపుకోవడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్టించి,ప్రకృతి పరిరక్షణకు తమవంతు భాగస్వామ్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఉత్సవ కమిటీలు భక్తులు ప్రశాంత వాతావరణంలో సమైక్యతా భావంతో పూజా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆ బొజ్జ గణపయ్య జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులను ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ పండగ సందర్భంగా పోలీస్,రెవెన్యూ, విద్యుత్ శాఖ ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్.సెక్రెటరీల వారికి అందరు సహకరించి ఆటపాటలతో పండగను ఆనందంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మట్టి గణపతినే పూజించి నదుల్లో నిమజ్జనం చేయడం వెనుక పర్యావరణ పరిరక్షణ “మట్టి నుండి పుట్టిన దేహం తిరిగి మట్టిలోనే కలిసిపోతుంది”అనే సృష్టి ధర్మం దాగి ఉందని తెలిపారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు

**టేకులపల్లి, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మండపం నిర్వాహకులకు ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు సూచించారు. గురువారం టేకులపల్లి సర్కిల్ పరిధిలో సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మూడు పోలీస్ స్టేషన్లు అయినా టేకులపల్లి, బోడు,ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కల్పించారు. గణేష్ నవరాత్రులు ముఖ్యంగా పాటించాల్సిన విషయాలను వివరించారు.

**1. భక్తి - ఆధ్యాత్మిక వాతావరణం**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించాలి. మండపం లో భక్తులకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దం, అసభ్య కార్యక్రమాలు నిర్వహించకూడదు. మతపర మైన భావాలను గౌరవిస్తూ ఇతర మతాలు, వర్గాల మనోభావాలను దెబ్బతీయకుండా కార్యక్రమాలు నిర్వహించాలి.ఊరేగింపులు, నిమజ్జనం వంటి కార్యక్రమాలను నిర్ణయించిన మార్గాలు, సమయాలకు అనుగుణంగా నిర్వహించాలి.

**2. బాధ్యత - నిర్వాహకుల కర్తవ్యం**

మండపానికి బాధ్యత వహించే నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకోవాలి.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్/పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలి.మండపం వద్దకు వచ్చే భక్తులకు క్యూలైన్లు, ప్రవేశం?నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేయాలి. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలకు ప్రత్యేకంగా సహాయపడే వాలంటీర్లను ఏర్పాటు చేయడం మంచిది. మండపం పరిసరాల్లో వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలి. ఎటువంటి వివాదం లేదా అవాంఛనీయ సంఘటన జరిగినా నిర్వాహకులు స్వయంగా గొడవకు దిగకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

**3. భద్రత - అత్యంత ముఖ్యమైన అంశాలు**

మండపంలో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి.విద్యుత్ వైర్లు, స్విచ్ బోర్డులు, జనరేటర్లు సురక్షితంగా ఏర్పాటు చేయాలి.మండపం వద్ద అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేందుకు మార్గం ఖాళీగా ఉంచాలి.మండపం చుట్టూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం మంచిది.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వాటిని తాక కుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. రాత్రివేళ మండపం వద్ద కనీసం కొంతమందిబాధ్యత కలిగిన వాలంటీర్లు ఉండాలి.నిమజ్జనం సమయం లో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదం, తొక్కిసలాట వంటి



ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు ప్రణాళిక ఉండాలి. గణేష్ ఉత్సవం భక్తికి ప్రతీక. భక్తితో పాటు ప్రతి నిర్వాహకుడు తన బాధ్యతను గుర్తించి, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,చట్టబద్ధమైన అనుమతులు నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలి. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చు. కాబట్టి ‘భక్తి - బాధ్యత - భద్రత’ అనే మూడు సూత్రాలను పాటిస్తూ గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దామని, నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని అన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్

- 42 బ్లాక్ స్పాట్ల వద్ద భద్రతా చర్యలు వేగవంతం చేయాలి
- జనవరి నుంచి ఆగస్టు వరకు 349 ప్రమాదాలు 164 మంది మృతి



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్10 (జనంసాక్షి) జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా విశ్లేషించి, ప్రమాదాల పునరావృతిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అధికారులు, వాహనదారులు, ప్రజలు సమష్టిగా బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలమని ఆయన అన్నారు.

ఐడీఓసీ కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో జిల్లాలో నమోదైన రోడ్డు ప్రమాదాలు, వాటికి దారితీస్తున్న కారణాలు, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్ల వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు 42 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో గతంలో జరిగిన ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి, అవసరమైన ఇంజినీరింగ్, రహదారి భద్రతా చర్యలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సూచించారు.

జిల్లాలో జనవరి నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు మొత్తం 349 రోడ్డు ప్రమాదాలు నమోదై 164 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ఒక్క ఆగస్టు నెలలోనే 36 రోడ్డు ప్రమాదాలు జరగగా 14 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాల సంఖ్య, తీవ్రతను తగ్గించే విధంగా ప్రమాదాలకు గల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

రహదారులపై పశువుల సంచారం, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలకు కారణమవుతున్నందున పశువులను రహదారులపైకి వదిలే యజమానులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అతివేగం, మైనర్లకు వాహనాలు అప్పగించడం, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగించకపోవడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలతో పాటు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

గుర్తించిన 42 బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరికలు, సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, రహదారి మార్కింగ్ తదితర భద్రతా ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు రహదారి భద్రతా సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ స్పాట్ల వద్ద చేపట్టిన పనుల పురోగతిని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రహదారులపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయడంతో పాటు, రహదారుల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను ఎప్పటికప్పుడు తొలగించి వాహనదారులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించాలని సూచించారు.

జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లో అత్యవసర వైద్య సేవలు అందేలా బ్లాక్ స్పాట్లకు సమీపంలోని ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని, అంబులెన్స్ సేవలు వేగంగా అందుబాటులోకి వచ్చేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక శాఖకు సంబంధించిన అంశం కాదని, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. ప్రమాదాలకు గల కారణాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి అనూష, జిల్లా ఇంటర్మీడియట్ శాఖాధికారి వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఈఈ నాగేశ్వరరావు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్, ఐఆర్‌పీడీ జిల్లా మేనేజర్ బాలాజీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం ప్రతిభకు అడ్డు కాదు

● మానవతా దృక్పథంతో సహకరిస్తున్న సారీబ్ రసూల్ ఖాన్



ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) పేదరికం చదువుకు అడ్డంకి కాదని, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపించింది ఖమ్మం జిల్లా కల్లూరుకు చెందిన షేక్ సనా. సాధారణ ఆటో డ్రైవర్ కుటుంబం నుంచి వచ్చిన సనా నీట్ లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించి పలువురికి స్ఫూర్తిగా నిలిచింది. సనా తండ్రి షేక్ యూసుఫ్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పరిమిత ఆదాయంతో కుటుంబ అవసరాలను తీర్చుకుంటూనే తన పిల్లల చదువుకు ఎలాంటి లోటు రాకుండా ఆయన కృషి చేశారు. తండ్రి పడుతున్న కష్టాలను స్ఫూర్తిగా తీసుకున్న సనా వైద్యురాలిగా ఎదగాలనే లక్ష్యంతో పట్టుదలగా చదివి నీట్‌లో మంచి ప్రతిభ కనబరిచింది. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన కౌన్సెలింగ్‌లో భాగంగా హైదరాబాద్‌లోని షాదాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో సనాకు ఎంబీబీఎస్ సీటు లభించింది. అయితే వైద్య విద్యకు అవసరమైన భారీ ఫీజులను చెల్లించడం ఆమె కుటుంబానికి ఆర్థిక భారంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన షాదాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ సారిబ్ రసూల్ ఖాన్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. సనా ప్రతిభతో పాటు ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని వైద్య విద్యకు సంబంధించిన ఫీజుతో పాటు, హాస్టల్, మెస్ సౌకర్యాలను కూడా ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చారు. దీంతో సనా వైద్య విద్యను ఎలాంటి ఆర్థిక భారం లేకుండా కొనసాగించే అవకాశం లభించింది. ఈ సందర్భంగా అడ్మిషన్ కమిటీ సభ్యుడు అబ్దుల్ మాజిద్ సనా కుటుంబానికి ఫీజు రుసుముకు సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సహకారం సనా కుటుంబానికి ఎంతో భరోసానిచ్చింది. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి వైద్య విద్యలో అడుగుపెట్టిన షేక్ సనా ప్రయాణం ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ప్రతిభ, పట్టుదల, కృషికి సమాజం నుంచి ప్రోత్సాహం తోడైతే ఎలాంటి ఆర్థిక పరిస్థితులనైనా అధిగమించి లక్ష్యాలను సాధించవచ్చని సనా విజయం చాటిచెబుతోంది.



# పంటల రక్షణపై రైతులకు అవగాహన

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 10:(జనం సాక్షి) ఎల్‌నినో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం రైతువేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ (ఆర్‌పీఎల్) శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. రాజేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు పంటల సాగు, సస్యరక్షణ చర్యలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. కేవీకే శాస్త్రవేత్తలు సహజ వ్యవసాయ విధానాలు, సస్యరక్షణలో పాటించాల్సిన పద్ధతులను వివరించారు. జీవన ఎరువుల ప్రాధాన్యతతోపాటు నీమాస్త్రం, బీజామృతం, ద్రవ బీజామృతం, బ్రహ్మాస్త్రం వంటి సహజ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ, వినియోగం, ప్రయోజనాలను వివరించారు. రైతు శిక్షణ కేంద్రం నిర్వాహకులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వి. భాస్కర్ ఎల్‌నినో పరిస్థితుల్లో పంటలను రక్షించుకునే చర్యలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. నియోజకవర్గ ఉద్యానవన అధికారి ఉద్యానవన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల వివరాలను వెల్లడించారు. ప్రత్యామ్నాయ కూరగాయల పంటల సాగుతో వాతావరణ ప్రతికూలతల వల్ల కలిగే నష్టాలను అధిగమించవచ్చని తెలిపారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. రాజేశ్ మాట్లాడుతూ రైతులు పంటల నమోదు ప్రక్రియను ఆన్‌లైన్‌లో సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు పంటల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఏ ఉమానగేష్, ఏఈఓలు, కేవీకే శాస్త్రవేత్తలు, అగ్రికల్చర్ ఆఫీసర్ వి. భాస్కర్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి :ఐసిడిఎస్

## సి డి పి ఓ ఉమా గ్రామ సర్పంచ్ అనురాధ విజ్ఞప్తి



కామేపల్లి,సెప్టెంబర్ 10 (జనం సాక్షి): గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కామేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ఉమా కొమ్మినేపల్లి గ్రామ సర్పంచ్ దారావత్ అనురాధ పిలుపునిచ్చారు గురువారం పోషణ మాసం లో భాగంగా కొమ్మినేపల్లి 1 అంగన్వాడి కేంద్రంలో బాలింతలు తల్లుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు,పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లుల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పరిశుభ్రత, జంక్ ఫుడ్ వలన జరిగే నష్టాలను, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను వివరించారు. అందరూ కలిసి పోషణ ప్రతిజ్ఞ చేశారు. అంత ముందు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టీ విజయలక్ష్మి, వరలక్ష్మి, అంగన్వాడి టీచర్ అరుణ,గర్భిణీలు, బాలింతలు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పాల్వంచ-కొత్తగూడెం వేదికగా ఆల్ ఇండియా సీనియర్స్ టెన్నిస్ టోర్నమెంట్

### సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు పోటీలు.. దేశవ్యాప్తంగా 300-400 మంది క్రీడాకారుల రాక



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్10 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ-కొత్తగూడెం జంట నగరాల వేదికగా తొలిసారిగా ఆల్ ఇండియా సీనియర్స్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, శ్యామల గోపాలం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి సహకారంతో సెప్టెంబర్ 16 నుంచి 22వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 నుంచి 400 మంది సీనియర్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. 35+, 45+, 55+, 65+, 70+, 75+ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పాల్వంచ మినీ స్టేడియం, శ్రీనివాస్ కాలనీ, కేటీపీఎస్ కాంప్లెక్స్, నవభారత్ కాలనీ, కొత్తగూడెం ప్రగతి మైదానం, సింగరేణి కాలరీస్ టెన్నిస్ కోర్టుల్లో మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు. జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు పాల్వంచ?కొత్తగూడెం జంట నగరాలు వేదిక కావడం ద్వారా ఈ ప్రాంతానికి క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి, సెక్రటరీ జాకరయ్య, వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ అన్నం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## తీదేడులో రాజకీయ ప్లెక్సీలకు చెక్!

### అందరికీ ఒకే నిబంధన సర్పంచ్ స్పష్టీకరణ..



**చింతపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** చింతపల్లి మండలం తీదేడు గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్లెక్సీలను ఏర్పాటు చేయరాదని సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామంలో శాంతియుత వాతావరణం, ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని కాపాడే ఉద్దేశంతోనే బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన ప్లెక్సీని పంచాయతీ సిబ్బంది తొలగించారని తెలిపారు.ఈ విషయంపై బీజేపీ నాయకులు ఎంపీడీవో, చింతపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో, సర్పంచ్ రీ-పిటిషన్ ద్వారా తన వివరణ సమర్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయం అన్ని రాజకీయ పార్టీలకు, వర్గాల ప్రజలకు సమానమైన ప్రభుత్వ కార్యాలయమని, రాజకీయ ప్లెక్సీల ఏర్పాటుతో అనవసర వివాదాలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎటువంటి రాజకీయ కక్షతో చర్య తీసుకోలేదని, నిబంధనలను అందరికీ సమానంగా వర్తింపజేసినట్లు తెలిపారు. ఫిర్యాదును వాస్తవ పరిస్థితుల ఆధారంగా పునఃపరిశీలించాలని ఎంపీడీవో, చింతపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్,గంటెల అలివేలు సోమయ్య,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్,శివర్ల పర్వతాలు యాదవ్,గ్రామస్తులు మర్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య, వీరమల్ల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు..

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి : ఎస్సై జె. జగన్




భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి): రానున్న గణేష్ ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోచంపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై జె. జగన్ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని, మండపాల ఏర్పాటుతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, లౌడ్‌స్పీకర్లను ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగించాలని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్ స్టంట్లు చేయడం, రెచ్చగొట్టే నినాదాలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై జె. జగన్ విజ్ఞప్తి చేశారు.

## దళితులను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ నాయకులపై పోలీసులకు కాంగ్రెస్ ఫిర్యాదు



**జనంసాక్షి,మిర్యాలగూడ:** దళితులను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గురువారం నాడు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 7న కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వెళ్లిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు దళితుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని డీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ చలిమళ్ల వెంకటరత్నం ఆరోపించారు.వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, వాసు, అంజయ్య, రాంబాబు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

### హ లియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా జనంసాక్షి సెప్టెంబర్ 10** గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతి యుతం గా, సోదరభావంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సూచించారు. గణేష్ చతుర్థి పండుగను పురస్కరించుకుని హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ప్రజలు పరస్పర సహకారంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన స్థలాలను ఎంపిక చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్, రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

**విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ**

మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్థానిక కౌన్సిలర్లు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, విద్యుత్ శాఖ లైన్‌మెన్లు కలిసి విగ్రహాలు వెళ్లే మార్గాలను ముందుగా పరిశీలించాలని తెలిపారు.వీధుల్లో ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలు, ఇతర విద్యుత్ సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, విగ్రహాలకు తగలకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు, ట్రాఫిక్ అంతరాయాలు, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజ రమేష్, తహసీల్దార్ చందర్ రావు , గౌరవ వార్డు కౌన్సిలర్లు, సలహాదారులు, అనుముల మండల సర్పంచుల కమిటీ అధ్యక్షుడు, మైనారిటీ మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలి

### ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్




**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నందు గురువారం నాడు టెక్ టీమ్ ఆపరేటర్స్, సైబర్ వారియర్స్ కు వివిధ పోలీసింగ్ వెబ్ అప్లికేషన్ల పై ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ హాజరై శిక్షణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీసీటీఎన్ఎస్ 2.0, క్రై-మాక్, ఐసీజేఎస్, టీఎస్-కాప్స్, డయల్-100, ఎఫ్ఆర్ఎస్, ఎంటర్‌ప్రైజ్ చెక్, ఈ-సాక్ష్య, సైక్యాప్స్, డోపామ్స్, ఎన్‌సీఆర్‌పీ, ఐరాడ్, సమన్వయ పోర్టల్, సీఈఐఆర్, దర్పణ్, సహయోగ్, వాత్సల్య, జిఆర్ఎం, ఎంఆర్ఎఫ్, నాట్ గ్రిడ్, గాండీవ తదితర వెబ్ అప్లికేషన్ల పై సిబ్బందికి శిక్షణ అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తు, నేరస్థుల గుర్తింపు, సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ సాక్ష్యాల సేకరణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని టెక్ టీమ్ ఆపరేటర్లు, సైబర్ వారియర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ రాము, సైబర్ సెల్ సీఐ జితేందర్, సిఐలు రమాకాంత్, లక్ష్మి, పోలీసు అధికారులు, టెక్ టీం ఆపరేటర్స్, సైబర్ వారియర్స్ , సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయాలి

## మల్లెలమడుగులో మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడా పోటీలు



**అశ్వాపురం సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎంఈఓ వీరస్వామి అన్నారు. మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడా పోటీలను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి చేతుల మీదుగా క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఎంపీడీవో ముత్యాలరావు, గ్రామ సర్పంచ్ నరసింహారావు, ఉపసర్పంచ్ గాడిద మహేష్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి తదితరులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ పోటీల్లో అండర్?14, అండర్?17 వయసు విభాగాల్లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. గొందిగూడెం, అశ్వాపురం, మల్లెలమడుగు, సీతారాంపురం, రామచంద్రాపురం తదితర పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ అశ్వాపురం గ్రేటర్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడా పోటీల ద్వారా ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ తెలుగు రచయితల మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** మనభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ తెలుగు రచయితల మహాసభల పోస్టర్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ గారు గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ దివాకర్ గారు మాట్లాడుతూ, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణతో పాటు రచయితలను ప్రోత్సహించడం అభినందనీయమని, సాహిత్య కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించవచ్చని అన్నారు. యువతలో తెలుగు భాష పట్ల ఆసక్తిని పెంపొందించేలా ఇలాంటి సాహిత్య సభలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో రచయితలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సాహిత్య చర్చలకు, భావ వ్యక్తీకరణకు మంచి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. మనభూమి ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, కవి, రచయిత అశోక్ ఉబ్బేపల్లి మాట్లాడుతూ, తెలుగు భాషా సాహిత్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో జాతీయ తెలుగు రచయితల మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రచయితలు, కవులు, సాహితీవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సాహిత్యంపై చర్చలు, కవితా కార్యక్రమాలు, రచయితల సన్మానాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. "సమాజాన్ని చైతన్యపరిచే శక్తి సాహిత్యానికి ఉంది. రచయిత తన కలంతో సమాజంలోని సమస్యలను ప్రశ్నించడంతో పాటు,



మంచి మార్పుకు మార్గం చూపాలి. తెలుగు భాషా సాహిత్యానికి సేవ చేస్తున్న ప్రతి రచయితకు వేదిక కల్పించడమే మనభూమి ట్రస్ట్ లక్ష్యం" అని అశోక్ ఉబ్బేపల్లి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మనభూమి ట్రస్ట్ గౌరవ సలహాదారు వార నాగేశ్వరరావు, ట్రస్ట్ కోశాధికారి చెరుకుపల్లి యశ్వంత్ పాల్గొన్నారు. ఆగస్టు 15 2026 న కూసుమంచి మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మనభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ రచయతల సభను వికాస వేదిక నుంచి దిగ్విజయంగా జరిగింది, అదేవిధంగా, 2027 జాతీయ తెలుగు రచయితల మహాసభలకు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మనభూమి ట్రస్ట్ నిర్వాహకులు కోరారు.

**సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్స్**

**9912372842,6300131268**

### బీసీ నిరుద్యోగ మహిళలకు 100 శాతం సబ్సిడీతో

# ఆటోమేటిక్ కుట్టు మిషన్లు

## ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల పథకానికి దరఖాస్తుల ఆహ్వానం: సెప్టెంబర్ 15 చివరి తేదీ




**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** నల్లగొండ జిల్లాలోని వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని ప్రారంభించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. సంజీవయ్య తెలిపారు. ఈ పథకం కింద అర్హత కలిగిన బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అంద ెజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం అర్హులైన మహిళల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు సెప్టెంబర్ 15, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించారు.

**అర్హతలు ఇవే..**

దరఖాస్తుదారుల వయస్సు 18 సంవత్సరాలు నిండి 55 సంవత్సరాలలోపు ఉండాలి. నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరాదరణకు గురైన వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, అనాథ మహిళలకు ప్రాధాన్యం ఉంటుంది. టైలరింగ్ శిక్షణ సర్టిఫికేట్ లేదా టైలరింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. కనీస అక్షరాస్యత తప్పనిసరి. 5వ తరగతి ఉత్తీర్ణులైన వారికి అవకాశం ఉంటుంది. ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకుండా ఉండాలి. 2023-24 సంవత్సరంలో బీసీ ఒకేషనల్ స్కీమ్ స్వయం ఉపాధి పథకం కింద ఆర్థిక లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కారు.

**దరఖాస్తు విధానం:**

అర్హులైన మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అనంతరం దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యార్హత పత్రాలు, టైలరింగ్ శిక్షణ లేదా అనుభవానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో సమర్పించాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు (ఎంపీడీవో), పట్టణ ప్రాంతాలకు చెందిన వారు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు సెప్టెంబర్ 15, 2026లోగా దరఖాస్తులు సమర్పించాలని వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. సంజీవయ్య కోరారు. ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం: అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# మహిళ అదృశ్యం



**తిరుమలగిరి (సాగర్), సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** తిరుమలగిరి సాగర్ మండలం చెంచువాని తండాకు చెందిన సీలం ఆదెమ్మ (36) అదృశ్యమైనట్లు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం సీలం ఆదెమ్మ భర్త శ్రీనుతో గొడవ జరగడంతో ఈ నెల 8న ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆదెమ్మ భర్త సీలం శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుమలగిరి సాగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆదెమ్మ ఆచూకీ తెలిసిన వారు తిరుమలగిరి సాగర్ ఎస్ఐ ఫోన్ నంబర్ 8712670199కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులుగా జాన్ విల్సన్ నియామకం

**సూర్యాపేట(జనంసాక్షి):** మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన చింత జాన్ విల్సన్ నియమితులయ్యారు. జాన్ విల్సన్ 2004లో ఎంఈఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పని చేశారు. 2005లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జిగా, జిల్లా కార్యదర్శిగా, 2011లో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా , 2016లో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, 2022లో రాష్ట్ర కోశాధికారిగా పని చేసిన జాన్ విల్సన్ సేవలను గురించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జాన్ విల్సన్ ని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. ఆయన నియామకం పట్ల పలువురు ఉద్యోగులు, స్నేహితులు, పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ ఎంఈఎఫ్ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉద్యోగుల, సంఘ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకాన్ని ధృవీకరించన మంద కృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు.

# హమాలీలకు సమగ్ర చట్టం,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సెప్టెంబర్ 15న హైదరాబాదులో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
- టేకులపల్లిలో పోస్టర్స్ ఆవిష్కరణ



**టేకులపల్లి, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే రాష్ట్ర సదస్సును హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియ న్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ పిలుపు నిచ్చారు. గురువారం టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్లో సదస్సు ప్రచార పోస్టర్లను ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లు, గోదాములు,రైస్ మిల్లులు,సిమెంటు, ఎరువుల గోదాములు, పరిశ్రమలు,ప్రైవేట్ కంపెనీల్లో పనిచేసే వేలాది మంది హమాలీ కార్మికులు నేటికీ చట్టబద్ధ మైన హక్కులు,రక్షణ లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వల్ల అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హమాలీలకు సమగ్ర చట్టం,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీకార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,50 సంవత్సరాల వయసు దాటిన హమాలీలకు నెలకు 10వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని,ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షు లు బోడ మంచా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా కోశాధికారి మేకల వినోద్, నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు,గుగ్గిళ్ళ వెంకన్న,బానోతు వెంకన్న,భూక్య బాలాజీ, జాటోత్ మోతీరామ్, బాబు,భూక్య దల్ సింగ్, గుగులోత్ బట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా.. వైద్యంలో భరోసాగా మేవా!

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 10 (జనంసాక్షి)** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు అనారోగ్య బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించింది. మండల కేంద్రానికి చెందిన బీయమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం కుటుంబ సభ్యులు మేవా కమిటీని సంప్రదించగా, కమిటీ నిర్ణయం మేరకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా బూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ జానీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మేవా కమిటీ తరఫున మరో రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మేవా ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్తులోనూ అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బీయమ్మ, జానీల ఆరోగ్యం త్వరగా




మెరుగుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద షేక్ దస్తగిరి, మేవా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా, సోహెల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్నం ఫౌండేషన్‌లో 45 మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు

**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ అనాథ శరణాలయంలో 45 మంది



దిక్కులేని దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు ఆదేశాలతో మంచుకొండ వైద్యశాల నుంచి డాక్టర్ మద్దినేని పూజ సారథ్యంలో వైద్య సిబ్బంది అన్నం ఫౌండేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా శరణాలయంలోని 45 మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. దివ్యాంగుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వారికి అవసరమైన వైద్య సహాయం అందించిన కలెక్టర్, జిల్లా వైద్యాధికారి, డాక్టర్ మద్దినేని పూజతో పాటు వైద్య సిబ్బందికి అన్నం సేవా ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

**ఆత్మకూరు(ఎం) సెప్టెంబర్ (10) జనంసాక్షి**

పుల్లాయిగూడెంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి గురువారం సర్పంచ్ రామలింగయ్య శంకుస్థాపన చేశారు. భవనానికి మాజీ సర్పంచ్ పెసరు గిరిజ గోపాల్‌రెడ్డి స్థలం అందించారు. మహిళా సంఘాల బలోపేతానికి భవనం ఉపయోగపడుతుందని బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఈ మల్లేష్, ఉపసర్పంచ్ తండ రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఖేల్ ఇండియా ఖమ్మం జిల్లా ఖో-ఖో బాలుర బాలికల జట్టు లు ఎంపిక

**కల్లూరు సెప్టెంబర్ 10(జనంసాక్షి)**

కల్లూరు మినీ స్టేడియంలో ఖమ్మం జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఖేలో ఇండియా' జిల్లా స్థాయి ఎంపిక పోటీలు రెండు రోజులపాటు నిర్వహించిన బాలురు బాలికల వివాహం పోటీలు గురువారం ముగిశాయి. గురువారం జరిగిన బాలికల జట్టు ఎంపిక కోసం మొత్తం 101 మంది క్రీడాకారిణులు పాల్గొనగా, 26 మంది పీడీలు, పీఈటీల సమక్షంలో నిర్వహించిన ఎంపికల్లో 12 మందితో కూడిన జిల్లా జట్టును ప్రకటించారు. ఈ జట్టు ఈ నెల 17న హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. కల్లూరులో 'ఖేలో ఇండియా' ఖో-ఖో ఎంపికలు నిర్వహణలో భాగంగా బుధవారంతొలిరోజు బాలుర విభాగం ఎంపికలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి మొత్తం 123 మంది క్రీడాకారులు తరలివచ్చారు. 24 మంది పీడీలు, పీఈటీల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 12 మంది క్రీడాకారులు కొమరం చందుకిశోర్, తోలేం సాగర్, గుమ్మడి నిఖిల్ వర్మ, బత్తుల గణేష్, గంగాధరిని వివేక్, భూక్యా నరసింహరావు, ఈసం అజయ్ కుమార్, షైక్ జావీద్, ఊకె మధు చరణ్, తాటి సర్వేశ్వరరావు, మొక్కటి జస్వంత్, మెరుగు ఉపేంద్ర. తదితరులను ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. అదేవిధంగా గురువారం జరిగిన బాలికల జిల్లా స్థాయి ఖో ఖో జట్టుకు గొంది మౌనిక, జమిలి రవళిక, గందు రాధిక, గోనే శ్రావణి, కదారి భవాని, దారవత్ ప్రవళిక, ఊకే మాధవి, కారం సమ్మక్క, పమ్మి వెంకటలక్ష్మి, శీలం తేజశ్రీ, మోకాళ్ళ కావ్య, షేక్ సాధిక. తదితర క్రీడాకారులు ఎంపికయ్యారు. ఖేల్ ఇండియా ఖో ఖో ఉమ్మడి జిల్లా స్థాయి జట్ల ఎంపికల్లోఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారులకు టీజీఐడీసీ చైర్మన్, జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు మువ్వా విజయ్ బాబు భోజన వసతి కల్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్, మట్టూరి




జనార్ధన్, క్రీడల నిర్వహణఅసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వ్యాయామ ఉపాధ్యాయులుపసుపులేటి వీరరాఘవయ్య,ప్రతినిధులు పి. నరసయ్య, ఎస్. రామారావు, ఎస్. ప్రసాద్, బి. భీమా పి. సతీష్ కుమార్ కె. తులసి జి. రమాదేవి సిహెచ్. త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# భట్టి చొరవతో మధిర, ఎర్రుపాలెంకు గోదావరి జలాలు

### వర్షాభావంలో రైతుల సాగునీటి కష్టాలకు పరిష్కారం



**మధిర, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మధిర, ఎర్రుపాలెం మండలాల రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నాగార్జునసాగర్ ఆయకట్టులోని రెండో జోన్‌కు సాగునీరు అందించేలా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సాగర్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను విడుదల చేశారు.మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మధిర మండలానికి, నిదానపురం మేజర్ ద్వారా మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రోచ్ఛారణల మధ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం శెట్టి కిషోర్ గోదావరి జలాలకు స్వాగతం పలికారు. కొబ్బరికాయలు కొట్టి, పూలతో తల్లి గోదావరి జలాలను స్వాగతించారు.రైతుల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవకు ఇదే నిదర్శనం. వర్షాభావ పరిస్థితుల్లో రైతుల సాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి, వారి ప్రయోజనాల కోసం భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక శ్రద్ధ, నిరంతర కృషి ఫలితంగానే మధిర, ఎర్రుపాలెం మండలాలకు గోదావరి జలాలు చేరుతున్నాయి. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులతో సమన్వయం చేసి గోదావరి జలాలను విడుదల చేయించిన భట్టి విక్రమార్క గారి రైతు పక్షపాత వైఖరికి ఇది మరో నిదర్శనం.రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించి, గోదావరి జలాలను మధిర, ఎర్రుపాలెం మండలాలకు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి× రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వరరెడ్డి మధిర, ఎర్రుపాలెం మండలాల గ్రామ సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా మైదానంలో

# యువ ప్రతిభకు పదును!

○ మొరంపల్లి బంజర్‌లో మండల స్థాయి క్రీడా పోటీలకు ఘన ప్రారంభం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**

విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ పోటీలను ఎంపీడీఓ కె. జమలారెడ్డి ప్రారంభించారు.వివిధ క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను అభినందిస్తూ, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొరంపల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర, ఉపసర్పంచ్ పొక్కుల రవి, పంచాయతీ కార్యదర్శి భవాని, ఎంఈఓ యదు సింహారాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పీఈటీలు, గ్రామ పెద్దలు కైపు రామచంద్రరెడ్డి, గాదె నర్సిరెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



# దుమ్ము.. ధూళి.. గుంతల రోడ్లు.. మణుగూరు ప్రజల బతుకు దుర్భరం!

## అధికారుల నిర్లక్ష్యం...? రాజకీయ నాయకుల మౌనం..!



**○ప్రాణాలు తీస్తున్న కాలుష్యం రోగాల భారిన పడుతున్న ప్రజలు..**

**○సింగరేణి, బిటిపిఎస్ ఏరియాలో గుంతల రోడ్లతో నరకప్రాయం..**

**మణుగూరు సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** పారిశ్రామిక ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుంది. స్థానికులు ఎంతో ఆనందపడ్డారు. మాకు మా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది అని ఆశపడ్డారు. ఈ ప్రాంతం దేశానికి వెలుగులు ఇస్తోంది.. ప్రభుత్వాల ఖజానాకు కోట్లాది రూపాయల ఆదాయాన్ని అందిస్తోంది. కానీ, అక్కడ నివసించే ప్రజల జీవితాల్లో మాత్రం చీకటిని, అనారోగ్యాన్ని, భయాన్ని నింపుతోంది. స్థానికులకు ఉద్యోగాలు లేక వలసలు వెళ్తున్నారు. ఈ పారిశ్రామిక ప్రాంతాల్లో ఎవరు లాభపడుతున్నారు ఎవరు నష్టపోతున్నారు. సింగరేణి బొగ్గు గనులు, బి టి పి ఎస్ (భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్) పరిసర ప్రాంతాల్లోని ప్రజల ప్రస్తుత దీనస్థితి ఇది. నిత్యం బొగ్గు రవాణా చేసే భారీ లారీల ధాటికి రహదారులు గాల్లో లేస్తున్న దుమ్ము, దూళి స్థానికుల ఊపిరి తిత్తులను దెబ్బతీస్తోంది. వీటికి తోడు మైనింగ్ బ్లాస్టింగ్ లతో ఇళ్లు ఎప్పుడు కూలిపోతాయో తెలియని భయానక వాతావరణం నెలకొంది. శ్వాస కోస గుండె సంబంధిత రోగాలతో మంచాన పడుతున్నారు. దుమ్ము ధూళితో మణుగూరులో నెలకు నలుగురు ఐదుగురు గుండెజబ్బులతో మరణిసున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు రాజకీయ నాయకులు వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**భూకంపాలను తలపిస్తున్న బ్లాస్టింగ్‌లు.. బీటలు వారుతున్న గోడలు!**

సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో నిత్యం జరిపే భారీ బ్లాస్టింగ్స్ (భూగర్భ పేలుళ్లు) స్థానిక గ్రామాలను వణకిస్తున్నాయి. పేలుళ్ల జరిగిన ప్రతిసారీ భూమి దద్దరిల్లుతూ భూకంపం వచ్చినట్లు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ తీవ్రమైన ప్రకంపనల ధాటికి పరిసర ప్రాంతాల్లోని ఇళ్ల గోడలు నిలువునా బీటలు వారుతున్నాయి.సిమెంట్లు ఊడిపోతూ, పునాదులు కదులుతుండటంతో ఎప్పుడు ఏ క్షణాన ఇళ్లు కూలి నెత్తిన



పడతాయోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. పేలుళ్లలో వాడే ఘాటైన రసాయనాలు గాల్లో కలవడం వల్ల ఊపిరి పీల్చుకోవడం కూడా నరకంగా మారింది. ఈ రసాయన అవశేషాలు స్థానిక జలాశయాల్లో, భూగర్భ జలాల్లో కలవడం వల్ల తాగునీరు సైతం విషతుల్యంగా మారుతోంది.

**దుమ్ము దూళి తో అప్పులపాలవుతున్న దుకాణదారులు!**

నిత్యం రహదారిపై వెళ్తున్న ఇసుక బొగ్గు లారీల వల్ల రహదారిపై ఉన్న దుమ్ము లేచి దుకాణాలపై పడుతోంది.బొగ్గు రవాణా లారీలు సృష్టించే కాలుష్యం రోడ్డు పక్కన ఉన్న చిన్న, మధ్యతరహా వ్యాపారుల పొట్ట కొడుతోంది. లారీలు వేగంగా వెళ్తుంటే లేచే దుమ్ము దూళి రోడ్డు పక్కన ఉన్న కిరాణా దుకాణాలు, హోటళ్లు, కూరగాయలు, ఫ్యాన్సీ స్టోర్లు, ఇతర వ్యాపార సముదాయాలపై దట్టంగా పేరుకుపోతున్నాయి. దుకాణాల్లోని సామాగ్రి అంతా నిమిషాల వ్యవధిలోనే దుమ్ముతో బొగ్గు రంగులోకి మారిపోతోంది.హోటళ్లు, బడ్డీ కొట్లల్లో ఆహార పదార్థాలపై దుమ్ము పడుతుండటంతో కస్టమర్లు రావడానికే భయపడుతున్నారు.దుమ్ము, ధూళి భరించలేక కస్టమర్లు రాకపోవడంతో వ్యాపారాలు పూర్తిగా క్షీణించి, దుకాణదారులు తీవ్ర నష్టాల పాలు అవుతున్నారు. జీవనోపాధి కోల్పోయి, అద్దెలు కట్టలేక, రోజు వారీ ఖర్చుల కోసం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా మని స్థానిక వ్యాపారులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**మృత్యు కూపాలుగా మారిన రహదారులు :**

స్థానిక రహదారులపై ప్రయాణించాలంటేనే ప్రజలు జంకుతున్నారు. రోడ్ల నిండా భారీ గుంతలు పడి, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని భయాందోళనల మధ్య వాహనదారులు ప్రయాణిస్తున్నారు. ఒకవేళ మరమ్మత్తులు చేస్తే అది మూడు నాలుగు ముచ్చటగానే ఉంటుంది. బొగ్గు రవాణా చేసే భారీ ఓవర్‌లోడ్ వాహనాలు విచ్చలవిడిగా తిరుగుతుండటంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. నిత్యం ఎక్కడో ఒకచోట బైక్‌లపై వెళ్లేవారు గుంతల్లో పడి తీవ్రంగా గాయపడుతుండగా, కొందరు అంగ వైకల్యంతో మరికొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. మణుగూరు ప్రాంతంలో ఒక్క ప్రధాన రహదారి ఆ రహదారి కూడా సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

**దుమ్ము దులితో పెరుగుతున్న మరణాల సంఖ్య:**

బొగ్గు ఇసుక భారీ వాహనాల వల్ల ప్రభుత్వానికి అధిక ఆదాయం వస్తుంది కానీ రహదారులు ప్రజల ఆరోగ్యాలను మరిచారు.రోగాల కోరల్లో ప్రజలు ఈ తీవ్రమైన రసాయన, బొగ్గు కాలుష్యం కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అస్తమా, బ్రాంకైటిస్, క్షయ (టిబి) వంటి ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారు. గాల్లోని కెమికల్స్ వల్ల కళ్ల మంటలు, చర్మపు అలర్జీలు సర్వసాధారణంగా మారాయి. కలుషిత గాలిని పీల్చలేక ప్రజలు నిత్యం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ సంపాదనంతా వైద్యానికే తగలేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. పాలకుల మౌనం..!**

ఇంత జరుగుతున్నా అటు సింగరేణి, బి టి పి ఎస్ యాజమాన్యాలు, ఇటు ప్రభుత్వ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు




వెల్లువెత్తుతున్నాయి. కాలుష్య నివారణకు రోడ్లపై నిరంతరం నీళ్లు చల్లడం, లారీలపై తార్పాలిన్లు కప్పడం, బ్లాస్టింగ్ పరిమితులు పాటించడం వంటి నిబంధనలను కంపెనీలు బేఖాతరు చేస్తున్నాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కళ్లున్నా కబోదుల్లా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

మరోవైపు, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులు, గెలిచాక ఈ ప్రాంత ప్రజల కష్టాలను, ఇళ్ల ధ్వంసాన్ని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులు ఎటు పోతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా కదలండి!లక్షల కోట్ల లాభాలు అర్జిస్తున్న సంస్థలు, పన్నులు వసూలు చేస్తున్న మున్సిపాలిటీ గ్రామపంచాయతీలు స్థానిక ప్రజల ప్రాణాలతో, ఆస్తులతో, వ్యాపారుల జీవనోపాధితో చెలగాటం ఆడటం తగదు. తక్షణమే యుద్ధప్రాతిపదికన రహదారులకు మరమ్మతులు చేపట్టాలి, బ్లాస్టింగ్ తీవ్రతను తగ్గించి బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి, నిరంతరం రోడ్లపై నీళ్లు చల్లాలి. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి పాలకులు, అధికారులు గురికాక తప్పదని, పెద్ద ఎత్తున రోడ్డు దిగ్బంధనానికి, గనుల ముట్టడికి స్థానికులు సిద్ధమవుతున్నారని హెచ్చరిస్తున్నారు.

## అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయం



**అశ్వాపురం సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మండలంలోని మొండికుంట గ్రామపంచాయతీకి చెందిన పాయం రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసరబాద శ్రీనివాస్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి అంత్యక్రియల ఖర్చుల కోసం సర్పంచ్ మర్రి సంధ్య రూ.5 వేలు, కాసరబాద శ్రీనివాస్ రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కోల్పోవద్దని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సాయం అందించిన వారిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, పాయం ఎర్రయ్య, తాటిపాముల రమేశ్, జంపాల ఉపేందర్, పాయం సీతారాములు, బట్టా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనామలీస్, నో మ్యాపింగ్ విచారణలను పరిశీలించిన సబ్ కలెక్టర్

**కల్లూరు సెప్టెంబర్ 10(జనంసాక్షి)**

కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, గురువారం ఎస్ఐఆర్?2026 ప్రక్రియలో భాగంగా అనామలీస్ నో మ్యాపింగ్ సమస్యలకుసంబంధించి అధికారులునిర్వహిస్తున్న విచారణలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఆయన పరిశీలించి, సంబంధిత అధికారులతో కేసుల పురోగతిపై సమీక్షించారు.అర్హత కలిగిన ఓటర్ల వివరాల పరిశీలన, అనామలీస్ నో మ్యాపింగ్ కేసులపై సమగ్ర విచారణ నిర్వహించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు మున్సిపాలిటీ కౌన్సిలర్లు వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది విచారణకు హాజరైనపలువురు ఓటర్లు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని కారు ఢీకొని యువకునికి గాయాలు

**టేకులపల్లి,సెప్టెంబర్ 10(జనంసాక్షి):** మోటార్ సైకిల్ పై వెళ్తున్న యువకుడిని అతివేగంగా వస్తున్న ఓ గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో ఆ యువకుడి తలకు తీవ్ర గాయమైన సంఘటన ఇల్లందు, కొత్తగూడెం ప్రధాన రహదారిలోని సులానగర్, సీతారాంపురం మార్గమధ్యంలో గురువారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని చింతలంక గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు అనే యువకుడు టేకులపల్లి వైపు నుండి తన మోటార్ సైకిల్ పై వెళున్న క్రమంలో అతివేగంగా కొత్తగూడెం వైపు నుండి షిఫ్ట్ కారు ఢీ కొట్టి, అదే వేగంతో కారు ఆపకుండా వెళ్ళిపోయాడు. ఆ యువకుడు అక్కడ రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయమై రక్తస్రావం అవుతుండటంతో స్థానికులు వెంటనే సులానగర్ పిహెచ్సి కి తరలించారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## పెద్దవూర ఎస్ఐ గోపాల్‌రావు



**పెద్దవూర సెప్టెంబర్ 10 ( జనంసాక్షి )**
వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దవూర ఎస్ఐ గోపాల్‌రావు పిలుపు నిచ్చారు. ఇటీవల శాంతి సంఘ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ఉత్సవాల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు.

**పోలీస్ శాఖ సూచనలు & నిబంధనలు:**
ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి: ప్రతి గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ వద్ద ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలి. డీజేలపై నియంత్రణ: డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. మద్యపాన నిషేధం & డ్రంక్ అండ్ డ్రైవ్: మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొన్నా, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయి. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా: సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, పుకార్లు, మతపరమైన భావాలను రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని హెచ్చరించారు. ట్రాఫిక్ కంట్రోల్: గణేష్ నిమజ్జనం రోజున భక్తులకు, వాహనదారులకు ఎలాంటి విఘాతం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇతర వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఉత్సవాలు విజయవంతంగా ముగిసేందుకు గణేష్ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

# రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్ దివాకర టీఎస్

పాస్‌బుక్‌లు లేకపోవడం, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో నమోదైన విస్తీర్ణానికి క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి తేడాలు ఉండడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. కొందరి భూమి తక్కువగా, మరికొందరి భూమి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా ఇలాంటి లోపాలను గుర్తించి సరిచేస్తామని స్పష్టం చేశారు. రీ-సర్వేకు సంబంధించి రైతులకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. రైతుల సమక్షంలోనే భూములను కొలుస్తామని, రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపించడంతో పాటు పక్క భూముల రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. సర్వేకు నోటీసులు అందుకున్న రైతులు, వారి కుటుంబంలోని భూ హక్కుదారులు, పట్టాదారు పాస్‌బుక్‌లో పేర్లు ఉన్నవారు తప్పనిసరిగా హాజరై పూర్తి వివరాలు అందించి అధికారులకు సహకరించాలని కోరారు. రీ-సర్వే పూర్తయితే భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భూమిపై మరింత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. సునీతా ఎలిజబెత్, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, ఆర్ ఐ రవికుమార్, సర్వేయర్ రాజశేఖర్, జీపీవో లు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు,రవి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, గౌర్రాజు రాములు, కూడెల్లి నాగేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలి

## అఖిల భారత యువజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి




**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 10(జనంసాక్షి):**
బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు, 32 వ వార్డు సిపిఐ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో ఆయన ఈ మేరకు గురువారం తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమ ఏర్పాటులో స్థానిక గిరిజనుల హక్కులను పరిరక్షించడంతో పాటు పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక గిరిజనుల హక్కులను కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని మహాసభ సైతం డిమాండ్ చేసింది.

## నేరాల నియంత్రణ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు నాణ్యత, సిబ్బంది విధుల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణలో సమర్థవంతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ , రూరల్ సీఐ ముత్తు లింగయ్య, స్థానిక ఎస్సై డి హరిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి సోషల్ మీడియా కీలక ఆయుధం

## రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ పెట్టేం నవీన్



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్‌గా నియమితులైన పెట్టేం నవీన్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పమ్మి అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా నేడు అత్యంత శక్తివంతమైన వేదికగా మారిందని, ప్రత్యర్థి పార్టీలు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.
2022లో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పెట్టేం నవీన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పమ్మి అశోక్ పనిచేస్తూ, సోషల్ మీడియా వేదికగా పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేసినట్లు పమ్మి అశోక్ తెలిపారు. ప్రస్తుతం పెట్టేం నవీన్ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం మరింత దూకుడుగా పనిచేసి బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు వాస్తవాలతో సమాధానం చెప్పే బలమైన డిజిటల్ వ్యవస్థగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి బలం.. సోషల్ మీడియానే ప్రజల్లోకి పార్టీ గొంతుకను తీసుకెళ్లే ప్రధాన వేదిక అని పేర్కొన్న పమ్మి అశోక్, రాబోయే రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీరపురం రామలక్ష్మణ్, ఖమ్మం సిటీ కోఆర్డినేటర్ ఏలూరు రవి, వైరా నియోజకవర్గానికి చెందిన తేజావత్ స్వామి, తెళ్ళూరి వీరయ్య, భూక్యా వెంకన్న, గోపి, ఇలప్రోలు వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్ అంకిత్

**◆సీతాయిగూడెంలో భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్..**
**◆గిరిజనులతో మాట్లాడి రీ-సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలను తెలుసుకున్న కలెక్టర్**



**భద్రాద్రి కొత్తగూడెం ,సెప్టెంబర్ 10(జనంసాక్షి):**
చంద్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, సర్వే ప్రక్రియను వేగవంతంగా, పూర్తి ఖచ్చితత్వంతో చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పరిధిలో మొత్తం 1,823 ఎకరాలకు భూ రీ-సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుతం గ్రామ సరిహద్దుల నిర్ధారణతో పాటు భూముల వివరాల పరిశీలన కొనసాగుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇటీవల గ్రామ సభను కూడా నిర్వహించామని, అన్ని శాఖల సమన్వయంతో రీ-సర్వే ప్రక్రియను చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో సుమారు 200 వరకు నివాసాలు ఉన్నట్లు అధికారులు వివరించగా, భూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో భూమి వివరాలు సరిపోని వారు, రికార్డుల్లో భూముల వివరాలు నమోదు కాని సందర్భాలు కూడా ఉన్నట్లు తెలిపారు. భూ రీ-సర్వే పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితిని గుర్తించి, రికార్డుల్లో అవసరమైన సవరణలు చేయడంతో పాటు అర్హులైన భూహక్కుదారులకు పాస్‌బుక్‌లు పొందే అవకాశం కలుగుతుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ గ్రామంలోని గిరిజనులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే వల్ల వారికి కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియ గిరిజన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు కలెక్టర్‌కు తెలిపారు. గతంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా భూములకు సంబంధించిన రికార్డుల సవరణలు, ఇతర ప్రక్రియలు పూర్తి చేసుకోలేకపోయిన వారికి ప్రస్తుత రీ-సర్వే ప్రక్రియ ద్వారా మేలు జరుగుతుందని చెప్పారు. పాత భూ రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూములను గుర్తించడం ద్వారా తమ భూ హక్కులకు మరింత స్పష్టత లభిస్తుందని గిరిజనులు పేర్కొన్నారు. గ్రామ పరిధిలో అటవీ భూములు కూడా గణనీయంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పెద్దగూడెం ఫారెస్ట్ బ్లాక్ పరిధిలో సుమారు 5,000 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉండగా, సీతాయిగూడెం గ్రామ పరిధిలో సుమారు 700 నుంచి 800 ఎకరాల వరకు అటవీ భూమి ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంతం రామవరం, చంద్రుగొండ తదితర అటవీ రేంజ్‌ల పరిధిలో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాత భూ రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించారు. సుమారు 1920ల నాటి పాత మ్యాప్‌లు, రికార్డులను పరిశీలిస్తూ అప్పటి భూముల హద్దులు, చెట్లు, కుంటలు, చెరువులు, తోటలు తదితర వివరాలను నమోదు చేసిన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అప్పట్లో ఏర్పాటు చేసిన భూ హద్దు రాళ్లు ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో కనిపించడం లేదని అధికారులు వివరించగా, భూ రీ-సర్వేలో హద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్‌లో కూడా సులభంగా గుర్తించే విధంగా శాశ్వత హద్దు గుర్తులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. భూ రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలు తదితర అంశాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూమి ఉండి రికార్డుల్లో నమోదు కాకపోవడం, పాస్‌బుక్ ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో భూమి వివరాలు లేకపోవడం వంటి సమస్యలను గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రికార్డుల్లో తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రీ-సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, సర్వే అధికారులు, అటవి శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జిల్లా కో- కన్వీనర్ గా కోనేటి రవి ఎంపిక



జాజిరెడ్డి గూడెం మండల **మిర్యాల గూడ:** తిమ్మాపురం గ్రామానికి చెందిన కోనేటి రవిని సూర్యాపేట దివ్యాంగుల జిల్లాకు కన్వీనర్ గా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డిలకు కోనేటి రవి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే బ్యాంకు ఉద్యోగుల దేశ వ్యాప్త సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఐతగోని మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ఎస్‌బీఐ రీజనల్ ఆఫీస్ నుంచి నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొని అనంతరం జరిగే సమ్మెలో పాల్గొనాలని కోరారు.



## వినాయక మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

### డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

**చిలుకూరు, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మండలంలో వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ బి. మోహన్‌బాబు సూచించారు. మండలంలోని ఏ గ్రామంలో మండపం ఏర్పాటు చేసినా పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేసినా, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడవద్దని ఎస్సై కోరారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.




## వినియోగదారుల మన్ననలు పొందాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలు పొందాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో నిర్వాహకులు ఎండీ రఫీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వల్లభ డెయిరీ పార్లర్ నూతన ఫ్రాంచైజీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకాన్ని పొంది నప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు. నమ్మకమైన సేవలను అందించి వ్యాపారంలో మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వేగంగా విస్తరిస్తున్న డెయిరీ బ్రాండ్‌లలో ఒకటైన వల్లభ డెయిరీ వారి ఉత్పత్తులను ప్రజలు ఆదరించి, వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బైరు వెంకన్న గౌడ్, రియాజుద్దీన్, ముంతాజ్ ఖాన్, మొయినుద్దీన్, కంపెనీ సిబ్బంది సలీమ్, నజీర్, కిరణ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

### గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం



**గుర్రంపోడు, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** రానున్న గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గుర్రంపోడు పోలీసులు సూచించారు. ఈ మేరకు గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌లో గురువారం గణేష్ ఉత్సవాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, లౌడ్‌స్పీకర్ల వినియోగం, గణేష్ నిమజ్జన కార్యక్రమం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు పాటించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పోలీసులు సూచించారు. అదేవిధంగా లౌడ్‌స్పీకర్ల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిమజ్జన కార్యక్రమాన్ని క్రమశిక్షణతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, యువత, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సంతోషకరమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు.



## రామాపురంలో మండల స్థాయి ఎస్జీఎఫ్ పోటీలు ప్రారంభం

**చిలుకూరు, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** మండలంలోని రామాపురం గ్రామంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ వేమూరి సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. గ్రామ ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్జీ శివకుమారి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. మైదానంలో విద్యార్థుల క్రీడాస్ఫూర్తి, పోటీతత్వం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనపనేని రామారావు, చిత్తలూరి రాజారావు, కోదాడ నియోజకవర్గ ఎస్జీఎఫ్ కార్యదర్శి సునీల్, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. సీతారాంరెడ్డి, పి. ప్రకాష్, శోభన్, నరసింహారావు, ఏ. లెనిన్, క్రీడా నిర్వహణ కమిటీ కార్యదర్శి కదిరి బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు.

## ముగిసిన మండల స్థాయి ఎస్ జీ ఎఫ్ క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం



**జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 10(జనంసాక్షి):** జాజిరెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్ లో రెండు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలల క్రీడాలు గురువారం ముగిసాయి. జూనియర్ విభాగంలో గెలిచినా క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. సీనియర్ విభాగం లో ప్రతిభ చూపిన వారిని డివిజన్ స్థాయి క్రీడలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బాలునాయక్, సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, ఎస్ జీ ఎఫ్ క్రీడల మండల కన్వీనర్ లోడంగి సైదులు, ఇంచార్జీ ఎచ్ ఎం ఎన్. మంజుల,పీ డీ లు పి. మల్లేష్, దాసయ్య పీఈటీలు బి.సైదులు,ఇమామ్,మైసయ్య, వెంకటేష్, లలితకుమారి, సుహాసిని,ఉపాధ్యాయులు డి. యల్లయ్య, యాదగిరి, జి.రామాంజనేయులు, పాఠశాలవిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**వలిగొండ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** వీరనారి చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి అన్నారు. ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండలో ట్రాన్స్‌జెండార్లకు డిఎస్పీ.శివరాం రెడ్డి హెచ్చరిక




నల్లగొండ ప్రతినిధి,సెప్టెంబర్ 10,(జనం సాక్షి): సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా గౌరవప్రదమైన జీవనం సాగించాలని నల్గొండ డీఎస్పీ కే. శివరాం రెడ్డి అన్నారు. నల్గొండ పట్టణ పరిధిలోని ట్రాన్స్‌జెండర్లతో ఆయన ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వ్యాపార సంస్థలు, దుకాణాలు, ఇళ్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, పండుగలు, శుభకార్యాలు తదితర సందర్భాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయడం లేదా వసూలు చేయడం చేయరాదని స్పష్టం చేశారు. ఎవరైనా స్వచ్ఛందంగా అందించే సహాయాన్ని మాత్రమే స్వీకరించాలని, డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడం, బెదిరించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రజలను వేధించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాన్స్‌జెండర్ల వేధింపులు, బెదిరింపులు లేదా బలవంతపు వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే వాటిని పరిశీలించి, నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే సమయంలో ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపులు లేదా ఇతర చట్టపరమైన ఇబ్బందులు ఉంటే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో ఒక భాగమేనని, వారి పట్ల ప్రతి ఒక్కరూ గౌరవభావంతో వ్యవహరించాలని డీఎస్పీ పేర్కొన్నారు. అదే విధంగా వారు కూడా ప్రజల హక్కులు, స్వేచ్ఛకు భంగం కలగకుండా చట్టబద్ధంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీఐలు ఆదిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదాబాబు, షరీఫ్తో పాటు జిల్లాలోని పలువురు ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వ సహకారం

### జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య



**సూర్యాపేట(జనంసాక్షి):** ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం ద్వారా అన్ని రకాల వసతులు, రాయితీలు కల్పిస్తామని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆయిల్ ఫామ్ రైతు సంఘం ప్రతినిధులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, డ్రిప్ కంపెనీ సిబ్బందితో సంయుక్తంగా సమావేశం నిర్వహించారు.ఇటీవల కాలంలో సూర్యాపేట జిల్లాలో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తున్న రైతులతో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు, వారి అభ్యర్థన మేరకు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు పలు డిమాండ్ లను జిల్లా ఉద్యాన అధికారికి విన్నవించారు. రైతుల డిమాండ్లను అధికారులకు తెలియపరిచి వాటిని పరిష్కరించెందుకు కృషి చేస్తామన్నారు.ఎఫ్ఎఫ్ బి పేమెంట్ విషయంలో ఏ మాత్రం ఆలస్యం జరగకుండా సంబంధిత అధికారుల చొరవతో వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూస్తామన్నారు.జిల్లాలో ఉన్న ఆయిల్ ఫామ్ సిబ్బంది కొరతను త్వరలో తీర్చి రైతులకు సూచనలు సలహాలు అందేలా సమన్వయంతో పని చేస్తామన్నారు.ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో రైతులు ఆయిల్ ఫామ్ చేసే సాగు చేసే విధంగా రైతు సంఘం నాయకులు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సాంకేతిక అధికారి ముత్తినేని మహేష్, ఉద్యాన అధికారులు కట్ట స్వాతి, పి.అనిత, ఎల్.ప్రదీప్తి, వి.ప్రమిత, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ అలీమ్,ఎంఐ ఇంజనీర్ నరేష్,అకౌంటెంట్ పులి మురళి,ఆయిల్ పామ్ రైతు సంఘం నాయకులు మన్నెం సదాశివారెడ్డి, బ్రహ్మ రెడ్డి, తూముల ఇంద్రసేనారావు, మల్లెల నాగి రెడ్డి, మహానంద రెడ్డి, బాబురావు, వెంకటేశ్వర రెడ్డి,ఉద్యాన విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్లు, డ్రిప్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

## రైతు ఫార్మర్ రిజిస్ట్రీ దరఖాస్తు చేసుకోవాలి

**ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ (10) జనంసాక్షి**

మండలంలోని మొరిపిరాలలో రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్న రైతు గుర్తింపు కార్డుల ప్రక్రియలో భాగంగా, గ్రామంలోని ప్రతి రైతు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అంబటి వేణు, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, సర్పంచ్ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి

### ఎస్ఐ సురేష్




**మాడుగులపల్లి, సెప్టెంబర్ 10( జనంసాక్షి):** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మాడుగులపల్లి ఎస్ఐ సురేష్ స్పష్టం చేశారు మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన అరేయ్ లేవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు ?రోడ్డు ప్రమాదాల నివారణకు, శాంతిభద్రతల పరిరక్షణకు వాహనదారులు చట్ట నిబంధనలు పాటించాలని సూచించారు ప్రతీ ఒక్కరూ ద్విచక్ర వాహనానికి బీమా, వాహనం నడిపే వ్యక్తికి లైసెన్స్ తప్పకుండా ఉండేలా చూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం సూర్యాపేట మండలం బాలెంల గ్రామ సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణుడు షేక్ అలీముద్దిన్ మాట్లాడుతూ క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని, జీవితంలో పోరాడి సాధించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బొమ్మిడి అశోక్, ఇక్బాల్, ప్రవీణ్,కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో రజకుల కులదైవాలకు ఘనంగా బోనాలు

### భక్తిశ్రద్ధలతో శ్రీ మడేలయ్య, మాచిదేవి, ఎల్లమ్మ దేవతలకు మొక్కులు



**చండూరు, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** చండూరు పట్టణంలో రజకుల కులదైవాలైన శ్రీ మడేలయ్య, మాచిదేవి, ఎల్లమ్మ దేవతలకు బోనాల ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు రజకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఉత్సవాల్లో భాగంగా మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి, భక్తిశ్రద్ధలతో ఆలయాలకు తీసుకువచ్చి దేవతలకు సమర్పించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. కులదైవాలను కొలవడం ద్వారా కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ బోనాల ఉత్సవాలను రజక సంఘం ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 12న నల్గొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

### పెండింగ్ కేసులు, వివాదాల పరిష్కారానికి అవకాశం..

### సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జి. హిమబిందు పిలుపు

**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 10,(జనం సాక్షి):** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శనివారం నల్గొండ జిల్లా కోర్టుతో పాటు జిల్లా పరిధిలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి. హిమబిందు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.వాజ్యదారుల ప్రయోజనార్థం నల్గొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థతో పాటు మండల న్యాయసేవాధికార కమిటీల ఆధ్వర్యంలో నల్గొండ, మిర్యాలగూడ, నకిరేకల్, దేవరకొండ, నిడమానూరు న్యాయస్థానాల్లో లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న కేసులు, వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశమని పేర్కొంటూ, కక్షిదారులు మరియు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జి. హిమబిందు కోరారు.

## పెద్దగూడెంలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని పెద్దగూడెం గ్రామంలో వాటర్ సప్లైకు సంబంధించి 24 గంటల విద్యుత్ సరఫరా అందించే ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం గ్రామ సర్పంచ్ పక్కిరు లత నర్సిరెడ్డి ప్రారంభించారు. గ్రామంలో నీటి సరఫరాకు విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు పి. మల్లారెడ్డి, కె. యాది రెడ్డి, గట్టు రామిరెడ్డి, వార్డు సభ్యులు, యువకులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి

### భూస్వామ్య దోపిడీ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనితకు ఘన నివాళి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** భూస్వామ్య దోపిడీ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఉద్యమించిన వీరవనిత చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతిని గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మండల రజక సంఘం, పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం, అణగారిన వర్గాల హక్కుల కోసం ప్రదర్శించిన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు ఐతరాజు బిక్షపతి, గౌరవ అధ్యక్షుడు చేరాల ప్రకాష్, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహా, మండల ప్రధాన కార్యదర్శి లింగాల మధుతో పాటు చేరాల లింగయ్య, గోరుగంటి రవీందర్, గరిసె జంగయ్య, లింగాల సురేష్, యంజాల కృష్ణ, ఇబ్రహీంపట్నం అంజయ్య, చింతల ఉపేందర్, బండిరాల సుశీల, లింగాల శ్రీనివాస్, గోరుగంటి దశరథ, గోరుగంటి శ్రీనివాస్, ఎంజాల నగేష్, ఎర్రబోతు మహేష్, చింతకింది సురేష్, కలుకూరి పాండు తదితరులు పాల్గొన్నారు.



## వీధిలైట్లు వెలగక విలవిల అధికారుల అలసత్వంపై ఆగ్రహం

- పాములపాడు గ్రామంలో చీకట్లలో ప్రజల నరకయాతన
- ఇండ్లలోకి జొరబడుతున్న పాములు వాట్సాప్‌లో పంపినా పట్టించుకోని వైనం



**మాడుగులపల్లి, సెప్టెంబరు 10 ( జనంసాక్షి):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో గత రెండు నెలలుగా వీధిలైట్లు వెలగకపోవడంతో చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నామని గ్రామస్తుడు ఏపూరి ఏడుకొండలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు గ్రామంలోని ప్రధాన బజార్లతో పాటు వీధుల్లో లైట్లు వెలగక రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు వీధులు చీకటిమయంగా మారడంతో పాములు, ఇతర విషకీటకాలు నేరుగా ఇండ్లలోకి జొరబడుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు ప్రత్యక్షంగా పాములు వచ్చిన సమయంలో ఫొటోలు తీసి ప్రజా ప్రతినిధులకు,అధికారులకు వాట్సాప్ ద్వారా పంపించినప్పటికీ వారిలో చలనం లేదని మండిపడ్డారు. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గత రెండు నెలలుగా పంచాయతీ కార్యదర్శి (సెక్రెటరీ) ని వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందించకపోవడం వెనుక ఉన్న అసలు కారణమేమిటో అర్థం కావడం లేదన్నారు అధికారులు తక్షణమే స్పందించి పాములపాడు గ్రామంలో వీధిలైట్లను పునరుద్ధరించి గ్రామస్తుల భద్రతకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

# సుబ్బయ్యకుంట శిఖం భూమిపై ఆక్రమణల ఆరోపణలు

## సర్వే నంబర్ 171లో నిర్మాణాలపై అనుమానాలు

## చెరువు హద్దులు గుర్తించి పరిరక్షించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**కారేపల్లి (సింగరేణి) సెప్టెంబర్ 10, జనంసాక్షి,**
సింగరేణి గ్రామంలోని సుబ్బయ్యకుంట చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 171 పరిధిలో ఉన్న చెరువు శిఖం భూమిలో కొంతకాలంగా నిర్మాణాలు చేపడుతున్నారని, మరికొంత భూమిని ప్లాట్లుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు.చెరువు శిఖంగా చెబుతున్న ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు కొన్ని నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు కూడా వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.దీంతో ఆయా నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? విద్యుత్ కనెక్షన్లు ఏ పత్రాల ఆధారంగా మంజూరు చేశారు? అనే విషయాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.సర్వే నంబర్ 171కు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి సుబ్బయ్యకుంట చెరువు అసలు విస్తీర్ణం, శిఖం భూమి హద్దులను నిర్ధారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి హద్దులు గుర్తించాలని కోరుతున్నారు.అదేవిధంగా చెరువు పరిధిలో ఉన్నట్లు చెబుతున్న నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు జారీ అయ్యాయా? విద్యుత్ కనెక్షన్లకు సమర్పించిన భూమి పత్రాలు ఏమిటి? అనే అంశాలనూ పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.చెరువులు,శిఖం భూములు భవిష్యత్ అవసరాలకు ఎంతో కీలకమైనందున ఆక్రమణలకు అవకాశం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.సర్వేలో ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణైతే నిబంధనల ప్రకారం తొలగించి,చెరువు భూమిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రాకపోకలు సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అన్నారు.పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిమజ్జన పాయింట్లపై తుది నిర్ణయం తీసుకోవాలని, నిమజ్జనం సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన సంఖ్యలో ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రూట్ మార్పులకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇంటర్నెట్, టీవీ కేబుల్స్ తదితర వాటిని అవసరమైన చోట్ల సర్దుబాటు చేసి, విగ్రహాల తరలింపునకు ఎలాంటి ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు, తనిఖీలు విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి సాకలి ఐలమ్మకు ఘన నివాళి

**ఖమ్మం, (జనంసాక్షి) :**
తెలంగాణ వీరనారి సాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతితో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు, సంఘ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా, ఖమ్మం జిల్లా జేఏసీ అధ్యక్షుడు లాల్, ఖమ్మం జిల్లా సంఘ అధ్యక్షుడు పాషా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లాలు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ దర్గా భాషా, సకిన, ఖాజాబి, బ్రహ్మం తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ భాషా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని ప్రజల కోసం ప్రాణాలర్పించిన షేక్ బందగి త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు.



షేక్ బందగి సేవలు, త్యాగాలకు తగిన గుర్తింపు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. షేక్ బందగి వర్ధంతి, జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు.



తెలంగాణ సాయుధ పోరాటంలో పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీలో గురువారం ఘనంగా నిర్వహించారు.



తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలు గురువారం పెనుబల్లి మండలంలో రాజకీయ ,ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని సీపీఎం మండల కన్వీనర్ పెద్దిన వేణు అన్నారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.
చంద్రుగొండ, జనంసాక్షి



తెలంగాణ దీరవనిత,తెలంగాణ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద రజక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నరు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, చింతకుంట్ల వెంకన్న

**తుంగతుర్తి సెప్టెంబర్ 10 (జనం సాక్షి)**
అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాధించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు, గురువారం పండగ పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం పట్టుదల పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు, ఆ రోజుల్లో విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి అరాచకాలను రజాకారుల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి తాన నాలుగు ఎకరాల భూమి పంటను కాపాడుకున్నదని అన్నారు, తెలంగాణ సాయుధ రైకంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ బహుజన పోరాట పటిమకు మహిళా ధీరత్వానికి ప్రత్యేకగా నిలిచిందన్నారు, ఈ మేరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుకల మంజులవెంకన్న ఉప సర్పంచ్ అన్నబోయిన శ్రీకాంత్ రజక సంఘం సభ్యులు పట్నం ఎల్లేష్ . మడి పెద్ది వీరన్న సీనియర్ కామ్రేడ్ నాయకులు వెంకటయ్య. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోతి యాకయ్య . యువజన నాయకులు కొండా సాయి తదితరులు పాల్గొన్నారు



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మధిర పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో రజక సంఘం అధ్యక్షుడు గోలి కిష్టయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి మరిచిన అధికారులు!

- వీరనారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించకపోవడంపై స్థానికుల ఆగ్రహం
- మహనీయుల త్యాగాలను భావితరాలకు ఎలా పరిచయం చేస్తారంటూ ప్రశ్నలు

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 10 జనంసాక్షి**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 10న చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించాల్సిన అధికారులు కనీసం కార్యక్రమం నిర్వహించకపోవడం విమర్శలకు తావిస్తోంది. పేదలు, రైతుల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. అలాంటి మహనీయురాలి వర్ధంతిని అధికారికంగా నిర్వహించి, ఆమె పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**భావితరాలకు ఏం సందేశం ఇస్తారు?**
ఒక మహిళా యోధురాలి వర్ధంతి కార్యక్రమాన్నే అధికారులు మరిచిపోతే.. రానున్న తరాలకు ఏమి దిశ, దశ చూపిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మహనీయుల జయంతులు, వర్ధంతులను కేవలం క్యాలెండర్‌లోని తేదీలుగా కాకుండా, వారి పోరాటాలు, త్యాగాలను ప్రజలకు గుర్తుచేసే సందర్భాలుగా నిర్వహించాలని కోరుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చాకలి ఐలమ్మ వంటి మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించి



వారికి ఘన నివాళులు అర్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.**





**తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని రానున్న రోజుల్లో అనగారిన వర్గాలు ఐక్యం కావాలని కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం రజకజన సేవా సంఘం ఆధ్వర్యంలోచాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాలను కొత్తగూడెం 3 టౌన్ సెంటర్లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.**



# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ : కలెక్టర్ అంకిత్

## భూమి, భుక్తి కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10( జనం సాక్షి)**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి కోసం ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురు వారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. భూమి, భుక్తి కోసం ఆమె చూపిన పోరాటపటిమ నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని తెలిపారు. ముఖ్యంగా యువత, మహిళలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక అభివృద్ధికి, సమానత్వం కోసం కృషి చేయాలని సూచించారు. చాకలి ఐలమ్మ జీవితం స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె పోరాటం నుంచి నేటి తరాలు ధైర్యసాహసాలు, మానవ విలువలు, సామాజిక బాధ్యత, న్యాయం వంటి విలువలను అలవరుచుకోవాలని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డిఆర్ఓ పద్మావతి, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి అధికారి ఎ. శ్రీలత, బీసీ సంఘాల నాయకులునేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, రెచర్ల సర్వేశ్వర రావు, కణతాల వసంత రావు, పోగుల లక్ష్మీనారాయణ, చిటికెన మసలయ్య, ముదిగొండ రాంబాబు, కొదుమూరి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ప్రశాంతంగా, నిర్వహించాలి

## మండపాల నిర్వాహకులకు దిశా నిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
గణేష్ నవరాత్రుల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ.. సహకరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. రానున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ మండపాల నిర్వాహకులతో నగరంలోని సూర్య తేజ ఫంక్షన్ హాల్ లో పోలీసు అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించి, ఉత్సవాల నిర్వహణలో పాటించాల్సిన భద్రతా నిబంధనలు, పోలీసు శాఖ సూచనలు, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ.. ఖమ్మం మున్నేరు నదిలో ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయంగా అనువైన ఖమ్మం అర్బన్ మండలంలోని దంసలాపురం గ్రామపంచాయతీ లోని కొత్తూరు చెరువులో కొనసాగుతున్న నేపథ్యంలో మట్టి విగ్రహాల ప్రతిష్ఠాపనకు సహకరించాలి అన్నారు. అదేవిదంగా గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ పోర్టల్ లో రిజిస్టర్ అయి మండపాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం ద్వారా మండపాల ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు, ఊరేగింపులు, నిమజ్జనం తదితర కార్యక్రమాలను ముందస్తు ప్రణాళికతో నిర్వహించే అవకాశం ఉంటుందని అన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్లు మరియు వైరింగ్‌ను నిపుణులతో తనిఖీ చేయించాలని సూచించారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా అవసరమైన అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచాలని, మండపాల వద్ద అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేందుకు మార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ మూసివేయకూడదని స్పష్టం చేశారు. మండపాల వద్ద భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణ, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని నిర్వాహకులకు సూచించారు. రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు నిర్వహించకుండా నిబంధనలను పాటించాలని తెలిపారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిర్ణయించిన మార్గాలు, సమయాలను పాటించాలని, ఊరేగింపులో పాల్గొనే వారు క్రమశిక్షణ పాటించేలా నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్ ప్రమాదాలు, నీట మునిగే ప్రమాదాలు తదితర ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులు, ఈత రాని వారు నీటిలోకి వెళ్లకుండా నిర్వాహకులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో మండపాల నిర్వాహకుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి, సమస్య లేదా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ గణేష్ నవరాత్రుల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని పోలీసు అధికారులు కోరారు.

**గణేష్ మండపాల నిర్వాహకులకు సూచనలు**

1) గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నిర్వాహకుల పేర్లు మరియు సంప్రదింపు నంబర్లు పొందుపర్చాలి.

2) విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి.

3) నిర్వాహకులు "విగ్రహాలను రహదారిలో కాని వివాదాస్పద స్థలాల్లో ప్రతిష్టించవద్దని విజ్ఞప్తి.

4) ప్రధాన రహదారులపై మరియు ట్రాఫిక్ రద్దీగా వుండే రహదారులపై విగ్రహాలను ఏర్పాటు చేయరాదు.

5) విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు. నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ పండల వద్దఉపయోగించాలి.

6) మండపాల వద్ద డీ జె లకు అనుమతి ఇవ్వబడదు, రెండు మైక్ తో కూడిన స్పీకర్లు(ధ్వని పరిమాణం తప్పనిసరిగా నాన్ డిస్ట్రబెన్స్ లెవెల్‌లో ఉండాలి) మాత్రమే అనుమతించబడతాయి. అదేవిధంగా



ఉదయం 6.00 నుండి రాత్రి 10.00 వరకు సమయాలను అనుసరించి మైక్ సౌండ్ సిస్టమ్ వినియోగించాలి.

7) గణేష్ మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు, కార్యక్రమాలు చేపట్టకూడదు.

8) ప్రతి గణేష్ మండపంలో ఇద్దరు సభ్యులు 24 గంటలు ఉండేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.

9) ప్రతి గణేష్ మండపం వద్ద నోటీసు బోర్డును, పాయింట్ బుక్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా నిర్వాహకుల సంప్రదింపు నంబర్లు మరియు వివరాలను పొందుపర్చాలి.

10) అగ్ని ప్రమాదాలను నివారించడానికి ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా ఫైర్ ప్రూఫ్‌గా ఉండేలా చూసుకోండి. తగినంత నీరు ఇసుక అందుబాటులో వుండాలి.

కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, భానుప్రకాష్, ఉస్మాన్ షరీఫ్, సత్యనారాయణ విద్యుత్ శాఖ డిఇ రామారావు, ఫైర్ అధికారి రామిరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ వినోద్ లౌహిటి, విద్యాసాగర్ పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయం

**చిలుకూరు, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం చిలుకూరు మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మగా జన్మించిన ఆమె చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి, వీర వనిత అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి ఐలమ్మ అని, సామాజిక మార్పు కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. 2022 నుంచి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ ఉపాధ్యక్షులు సిరాపురపు శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సాహెబలి, గ్రామ కార్యదర్శి చిలివేరు ఆంజనేయులు, కాకతీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య, డీవీఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్‌రావు, కాటూరి అంకుల్, రాములు, వెంకటి, అంజయ్య, సిద్ధార్థ, రామలింగయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా ధీరత్వానికి ప్రతి క అని మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు, **తుంగతుర్తి జనంసాక్షి**



**మండలంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను గురువారం రజక సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని, ధైర్యసాహసాలను ఈ సందర్భంగా నాయకులు, ప్రజలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్, తిరుమణి నాగరాజు గౌడ్, మండల నాయకులు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు. బొమ్మలరామారం జనంసాక్షి**



**గుర్రంపోడు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 41వర్ధంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.**



**జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వీరనారి చాకలి ఐలమ్మ 41 వ,** వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి వెంకన్న, ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మర్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, తవిటి శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పట్టణ లాండ్రీ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు ఇందిరాల నరసయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇందిరాల నరసయ్య మాట్లాడుతూ భూస్వాములు, దేశముఖుల దోపిడీకి వ్యతిరేకంగా, తాను పండించిన పంటను కాపాడుకునేందుకు చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, వడ్డాణపు శ్రీనివాస్, అలవాల ఉపేందర్, ఇందిరాల రాంబాబు, అలవాల అంజి, ఇందిరాల శ్రీనివాస్, వడ్లనపు నరసింహారావు, దుగ్గి నరసింహారావు, ఇందిరాల పిచ్చయ్య, చెరుకు రామారావు, చిక్కుళ్ళ తిరపయ్య, పగిలి నారాయణ, ఆళ్ల నాగేశ్వరరావు, రేపాకుల వీరస్వామి, యాదగిరి, పిన్నపు వెంకటరెడ్డి, సురభి కోటయ్య, పోతుల చంటి, మీరా, ఇంద్రాల రవి, సిలువేరు శ్రీనివాస్, పాశం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



**భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర తెలిపారు.**

హుజూర్ నగర్ రూరల్, జనంసాక్షి



వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రజక సంఘం నాయకులు అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## మేళ్లచెరువులో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి

### - సిపిఎం ఆధ్వర్యంలో నివాళులు




**మేళ్లచెరువు: జనం సాక్షి** మేళ్లచెరువు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వట్టేపు సైదులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజా సంఘాల మండల నాయకులు బద్దుల సైదులు, మేడిపల్లి అశోక్, బావని ఆదినారాయణ, జబ్బార్, గోపి, నరేష్, శంబయ్య, మల్లయ్య, తోకల శీను, పాలెల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.



**మర్రిగూడ మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**